

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు నామినేషన్



3





# కుట్రలపట్ల అప్రమత్తం



- వాచ్‌మేన్ రంగన్న మృతి అనుమానాస్పదమే
- పోలీస్ విచారణలోనూ అదే నిర్ధారణైంది
- పోలీసులే చంపారన్న కథనాలు కుట్రలో భాగమే
- జగన్ పాల్పడుతున్న అరాచకాల్ని తిప్పికొట్టాలి
- కేసులో సాక్షులు వరుసగా చనిపోతున్నారు
- సాక్షులను రక్షించాల్సిన బాధ్యత మనపైనా ఉంది
- వివేకా కేసుపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ

- వివరాలు 3

# ఇక నేరుగా పౌరసేవలు!

- వేగంగా అడుగులేస్తున్న ఏపీ సర్కారు
- డీపీవో క్యాడర్ మార్పునకు కేబినెట్ ఓకే
- కుప్పం సెగ్మెంట్‌లో డిజిటల్ నెర్వ్ సెంటర్
- సీఎం అధ్యక్షతన కేబినెట్ భేటీ
- కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రిమండలి

3

# ఆర్జనలో అతివలే టాప్!

- మహిళా పారిశ్రామికవేత్తల ప్రాతినిధ్యం పెరగాలి
- ప్రభుత్వంనుంచి మహిళలకు మరిన్ని ప్రోత్సాహకాలు
- కృత్రిమ మేధపైనా మహిళలు దృష్టి పెట్టాల్సిన తరుణం
- మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో సీఎం చంద్రబాబు పిలుపు

2






# ఆర్ఈ రంగంలో కొత్త శకం!

- టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం
- పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49 వేల కోట్ల పెట్టుబడులు
- వచ్చే ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీపీఆర్ఈఎల్ ఎంఓయూ

5

స్కూలు కిట్స్, గుడ్లు, చిక్కీల్లో

# రూ. వెయ్యి కోట్లు ఆదా!



- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటన
- రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్
- లోపాలకు తావులేకుండా ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- నైతికత, మహిళల గౌరవంపై ప్రత్యేక పాఠ్యాంశాలు
- వచ్చే కేబినెట్ సమావేశంలో టీచర్ల ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ప్రతిపాదన
- శాసనసభలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

4

ఏఎన్‌యూ బీఎడ్ ప్రశ్నపత్రం లీక్

## మంత్రి లోకేష్ సీరియస్

- పరీక్ష రద్దుకు నిర్ణయం
- బాధ్యులపై కఠినచర్యలకు ఆదేశం

3



# ఏఐతో పాలనలో వేగం

- వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- సాంకేతికత సాయంతో పాలనా సామర్థ్యం మెరుగు
- పౌరసేవలు సులభతరం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాల నడుమ ఎంఓయూ

5



అనారోగ్యంతోనే అసెంబ్లీకి మంత్రి నిమ్మల..

# సస్పెండ్ చేయించాలా అంటూ మంత్రి లోకేష్ చమత్కారం

- విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని స్పీకర్‌కు వినతి
- శాసనసభలో, వెలుపల రామానాయుడుపై లోకేష్ ఆప్యాయత

4

## భవిష్యత్తులోనూ విద్యుత్ చార్జీలు పెంచబోం

- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ

7

## మహిళలకు చంద్రబాబు ఆర్థిక భరోసా

- నేడు లక్ష మంది మహిళలకు కుట్టు శిక్షణ ప్రారంభం: మంత్రి సవిత

7

## గోరకల్లుకు జగన్ ఘోర అన్యాయం

- పనులు పూర్తి కాకుండానే ప్రీక్లోజర్ చేసిన దుర్మార్గుడు
- అత్యవసర పనులు చేపట్టి త్వరలోనే పూర్తిచేస్తాం: మంత్రి నిమ్మల

8

చైతన్యరథం

# ఆర్జనలో అతివలే టాప్!












- **మహిళా పారిశ్రామికవేత్తల ప్రాతినిధ్యం పెరగాలి**
- **ప్రభుత్వంనుంచి మహిళలకు మరిన్ని ప్రోత్సాహకాలు**
- **కృత్రిమ మేధపైనా మహిళలు దృష్టి పెట్టాల్సిన తరుణం**
- **మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో సీఎం చంద్రబాబు పిలుపు**

అమరావతి (చైతన్య రథం): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. న్యూ జెనరేషన్ -టెక్డ్ ఫర్ సస్టైనబుల్ ఎంటర్ప్రైజెస్ -ప్రోస్పెరిటీ ఫర్ ఆల్" అనే అంశంపై విజయవాడ నోవోటెల్ హెూటల్లో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ సదస్సులో మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధిని పెంచడం, సాంకేతికత వినియోగం, నూతన ఆవిష్కరణల ద్వారా ఆర్థికంగా వృద్ధి సాధిస్తారని వివరించారు.

## మగవారికంటే మహిళలే మెరుగ్గా రాణిస్తున్నారు

ప్రస్తుతం మహిళలు సంపాదనలో పురుషులకంటే మెరుగ్గా రాణిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. అన్నిరంగాల్లో అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. శ్రామిక శక్తిలో మహిళలు లేకుండా పురోగతి అసాధ్యమని వివరించారు. ప్రపంచ దేశాల్లోకెల్లా భారతదేశంలో మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. 'నా చిన్నతనంలో నా తల్లి వంటగదిలో పడ్డ ఇబ్బందులు నేను చూశాను. నా తల్లిపడిన కష్టం ఏ మహిళా పడకూడదనే ఉచిత గ్యాస్ కనెక్షన్లు తీసుకొచ్చాను. నా తల్లి కష్టం ఈ పథకాన్ని తీసుకురావడానికి ప్రేరణగా నిలిచింది. ప్రస్తుతం దీపం -2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇచ్చి మహిళలపై భారాన్ని మరింత తగ్గిస్తున్నాం. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలను దాదాపు 45 శాతం మహిళలే నడిపిస్తున్నారు. బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు అందించి స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడంతో మహిళలకు ఆర్థికంగా స్వావలంబన సాధిస్తారని, అందుకోసం అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. దీని కోసం ప్రభుత్వం ప్రముఖ బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటుందని వివరించారు.

## ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా మద్దతు

రాష్ట్రంలో వ్యాపారం ప్రారంభించాలనుకున్న ఏ మహిళకైనా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నిర్మాణాత్మకమైన మద్దతు అందిస్తామని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు. మహిళలను అన్ని రకాలుగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ విషయం తాను ఇప్పుడు మాట్లాడటం కాదు... రాబోయే రోజుల్లో ఫలితాలను కూడా చూపిస్తానని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని మహిళలను ప్రోత్సహించి అద్భుతాలను సృష్టిస్తామని అన్నారు.

## ఏఐలోనూ మహిళలు రాణించాలి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మహిళ కూడా ఏఐలో రాణించాలి. భవిష్యత్ అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌దే. మీరు ఆఫీసులో పని చేసి ఇంటికి వెళ్లేముందుగా ప్రోగ్రామ్ చేసుకుని ఇంటికి చేరుకునే సమయానికి ఆహారాన్ని సిద్ధంగా ఉంచుకోవచ్చు. నూతన ఆవిష్కరణలే మన జీవితాలను మార్చుతాయి. స్వర్ణాంధ్ర విజన్ -2047 ప్రకారం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ ఆవిష్కరించాలన్న ఉద్దేశంతో విజన్‌ను రూపొందించాం. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా ప్రపంచంలోనే నెంబర్‌గా నిలిపి 15 శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## డిజిటల్ అక్షరాస్యత అవసరం

నిరంతర అభ్యాసం ప్రతి ఒక్కరికీ అవసరం. అభ్యాసం అనేది జీవితాంతం కొనసాగే ప్రక్రియ. తద్వారా అపారమైన జ్ఞానాన్ని పొందగలం. ప్రపంచం వేగంగా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంచుకోవాలి. డిజిటల్ టెక్నాలజీ ప్రయోజనాలను పొందాలంటే డిజిటల్ అక్షరాస్యత తప్పకుండా అవసరం. పౌరులు టెక్నాలజీతో పాటు సెల్‌ఫోన్‌లను కూడా విరివిగా వినియోగించాలి. ప్రస్తుత కాలంలో భార్యలేకుండా భర్త, భర్త లేకుండా భార్య జీవించగలుగుతున్నారు. కానీ సెల్‌ఫోన్ లేకుండా ఏ ఒక్కరూ ఉండలేకపోతున్నారు. మహిళలు పని, గృహ బాధ్యతలను సమర్థవంతంగా సమతుల్యం చేసుకోవడానికి వీలుగా రాష్ట్రంలో వర్క్ ఫ్రంహెూం విధానాన్ని తీసుకురాబోతున్నాం. మహిళలు నూతన ఆవిష్కరణలు తీసుకురావాలి. మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది.

మహిళా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. అవకాశాలను అంచనా వేసుకుని, రాష్ట్ర పురోగతికి సమిష్టిగా పనిచేయాలి. రాష్ట్రాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం. కార్యాచరణ, ఆవిష్కరణల ద్వారా ఏపీని ఎంట్రప్రెన్యూర్‌లకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేసి రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు అందరం పనిచేద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.





# కుట్రలపట్ల అప్రమత్తం

- వాచ్‌మేన్ రంగన్న మృతి అనుమానాస్పదమే
- పోలీస్ విచారణలోనూ అదే నిర్ధారణైంది.
- పోలీసులే చంపారన్న కథనాలు కుట్రలో భాగమే
- జగన్ పాల్పడుతున్న అరాచకాల్ని తిప్పికొట్టాలి
- కేసులో సాక్షులు వరుసగా చనిపోతున్నారు..
- సాక్షులను రక్షించాల్సిన బాధ్యత మనపైనా ఉంది
- వివేకా కేసుపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ



అమరావతి (చైతన్య రథం): వాచ్‌మేన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చించారు. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉంది' అని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మేన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధారణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని గుర్తు చేశారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు.

## జగన్ చేస్తున్న అరాచకాల్ని తిప్పికొట్టాలి

వివేకా హత్య ఘటన నుంచి పరిణామాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. 'రాజకీయ ముసుగులో కరడుగట్టిన నేరస్థులు రాష్ట్రంలో ఉన్నారు.

రాజకీయాలను పూర్తిగా నేరమయం చేసే చర్యలకు పాల్పడుతున్నారు. స్వలాభం కోసం రాజకీయాలను జగన్ నేరపూరితంగా మార్చేశారు. ప్రజలను ఏమార్చేందుకు జగన్ చేస్తున్న అరాచకాల్ని తిప్పికొట్టాలి. నేరాల్లో ఆరితేరిన వారిని అదుపు చేయాల్సిన అవసరం ఉంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

వివేకా హత్యకేసు విషయంలో జగన్ ఎలా వ్యవహరించారో ఉదాహరణలతో సహా సీఎం గుర్తు చేశారు. 'గుండెపోటు అని, గొడ్డలి వేటని... తర్వాత నాపై ఆరోపణలు చేశారు. ప్రతిపక్షంలో ఉంటే సీబీఐ దర్యాప్తుకోరి, అధికారంలోకి వచ్చాక వద్దన్నారు. బాధితురాలైన చెల్లినే నిందితురాలిగా చూపించే ప్రయత్నం చేశారు" అని చంద్రబాబు అన్నారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు.

కేసు సీబీఐ పరిధిలోవున్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతి.. వివేకా హత్యపై మాట్లాడుకోవడాన్ని డ్రైవర్ విన్నందునే.. తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని వివేకా హత్య కేసు చర్చలో ప్రస్తావనకు వచ్చింది.

# ఇక నేరుగా పౌరసేవలు!



- వేగంగా అడుగులేస్తున్న ఏపీ సర్కారు
- డీపీవో క్యాడర్ మార్పునకు కేబినెట్ ఓకే
- కుప్పం సెగ్మెంట్‌లో డిజిటల్ నెర్వ్ సెంటర్
- సీఎం అధ్యక్షతన కేబినెట్ భేటీ
- కీలక నిర్ణణాలు తీసుకున్న మంత్రిమండలి

అమరావతి (చైతన్య రథం): ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. జిల్లా పంచాయతీ అధికారుల కేడర్ క్రమబద్ధీకరణపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సమర్పించిన ప్రతిపాదనలపై మంత్రి మండలి సుదీర్ఘంగా చర్చించింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా క్యాడర్‌లో మార్పులు చేపట్టాలన్న పంచాయతీరాజ్ ప్రతిపానకు ఆమోద ముద్ర వేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకందేలా చేసేందుకు క్యాడర్ మార్పులకు నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు మంత్రి మండలి ఓకే చెప్పింది. కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనపైనా చర్చించిన కేబినెట్ ఆమోదం తెలిపింది. వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ.. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాలకు ఓకే చెప్పింది. సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్కు ఉచిత భూ కేటాయింపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాలకు ఉచిత భూ కేటాయింపు, రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం తెలుపుతూ.. 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# ఏఎన్‌యూ బీఎడ్ ప్రశ్నపత్రం లీక్

## మంత్రి లోకేష్ సీరియస్

- పరీక్ష రద్దుకు నిర్ణయం
- బాధ్యులపై కఠినచర్యలకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ) బీఎడ్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి ముందే సోషల్ మీడియాలో లీక్ కావడంపై విచారణ జరిపించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా

## నాగబాబు నామినేషన్



అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు. రిటర్నింగ్ అధికారి వనితారాణికి నాగబాబు నామినేషన్ పత్రాలు అందచేశారు. నాగబాబు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చైతన్యరథం

## స్కూలు కిట్స్, గుడ్లు, చిక్కీల్లో

# రూ. వెయ్యికోట్లు ఆదా!

- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటన
- రాబోయే నాలుగేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్
- లోపాలకు తావులేకుండా ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- నైతికత, మహిళల గౌరవంపై ప్రత్యేక పాఠ్యాంశాలు
- వచ్చే కేబినెట్ సమావేశంలో టీచర్ల ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ప్రతిపాదన
- శాసనసభలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాబోయే అయిదేళ్లలో స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల కొనుగోళ్ల టెండర్లలో అవకతవకలను అరికట్టి రాష్ట్ర ఖజానాకు వెయ్యికోట్ల రూపాయలు ఆదా చేయబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. టెండర్లలో పారదర్శక విధానాలను అమలుచేయడం ద్వారా పెద్దఎత్తున ఖజానాకు నిధులు ఆదా చేస్తున్నామన్నారు. ఒక్క చిక్కీల్లోనే రూ.63కోట్లు (36శాతం) ఆదా చేశాం, రాబోయే అయేదేళ్లలో రూ.300 కోట్లకు పైగా చిక్కీల కొనుగోలులోనే ఆదా అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, కరిక్యులమ్ మార్పులు, మౌలిక సదుపాయాలపై అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు శుక్రవారం మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... స్కూల్ కిట్స్‌లో కూడా 8 నుంచి 9 శాతం వరకు అంటే రూ.70కోట్ల వరకు ఆదా అవుతాయన్నారు. కోడిగుడ్లలో కూడా 10నుంచి 12శాతం తగ్గింది. రేట్లు తగ్గించడంతోపాటు క్వాలిటీ మెయింటెన్ చేయాలని అధికారులకు చెప్పాను. విద్యా వ్యవస్థలో సంస్కరణల అమలుపై మేందృష్టిసారించాం. స్కూల్ కిట్స్ విషయంలో థర్డ్ పార్టీతో మానిటరింగ్ పెట్టాం. టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు బరువుగా ఉన్నాయని పలువురు చెప్పడంతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పుస్తకాల బరువు తగ్గించేందుకు మహారాష్ట్ర మోడల్‌లో సెమిస్టర్ వారీ విధానం తెస్తున్నాం. స్కూలు కిట్స్‌లో ఇంకా ఎక్కువ ఆదా అయ్యేది,కానీ యూనిఫాం నాణ్యతగా ఉండాలనే ఉద్దేశంతో టూ సైడ్ ప్రింటింగ్‌తో మంచి క్లాత్ ఇచ్చాం, ప్రస్తుత యూనిఫాం మరో ఏడాది కూడా వాడవచ్చు. అందువల్ల యూనిఫాంలో ఆదా తగ్గిందని మంత్రి లోకేష్ వివరించారు.

### ఈ నెలలోనే మెగా డీఎస్సీ ప్రకటన

1994 నుంచి 2024వరకు డీఎస్సీల ద్వారా వివిధ ప్రభుత్వాలు 2.53 లక్షల ఉపాధ్యాయులను నియమించగా, అందులో 71శాతం.. అంటే 1,80,272 పోస్టులు టీడీపీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నపుడు భర్తీ చేశాం. విద్యపట్ల మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ గణాంకాలు తెలియజేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ ఫైలుపై పెట్టారు, అందులో భాగంగా పారదర్శకంగా టెట్ కూడా నిర్వహించాం. టెట్ నుంచి నోటిఫికేషన్ ప్రకటించేలోపు సమస్యలపై వన్ మ్యాన్ కమిషన్ కూడా వేశాం. దాని వల్ల కొంచెం జాప్యమైంది. ఎట్టి పరిస్థితుల్లో 16,347 పోస్టుల భర్తీకి ఈ నెలలో నోటిఫికేషన్ ఇస్తున్నాం. 1994 నుంచి ఇప్పటివరకు డీఎస్సీపై పడిన కేసులన్నింటినీ పరిగణనలోకి తీసుకొని లోపాలకు తావు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించాను. పాఠశాల విద్యలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. జీఓ 117కు ప్రత్యామ్నాయంపై ఉపాధ్యాయ సంఘాలతో సుమారు అయిదున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించా. మన ప్రభుత్వం పరదాలు కట్టుకుని, 144సెక్షన్ పెట్టి పాలించేది కాదు. ప్రజలకు జవాబుదారీతనం ఉండాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం. చర్చలు జరిపిన సంఘాల్లో వైసీపీ అనుబంధ సంఘం కూడా ఉంది. వాళ్లు లోపల ఏం మాట్లాడలేదు, అన్నీ బాగున్నాయని వెళ్లారు. అందరితో చర్చించి జీఓ 117 రద్దు చేసి, ప్రత్యామ్నాయం తెస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### పారదర్శకంగా సీనియారిటీ లిస్టు ప్రకటన

ఏపీ చరిత్రలో మొదటిసారి టీచర్స్ సీనియారిటీ లిస్టు ప్రకటించబోతున్నాం. సాధారణంగా సీనియారిటీ లిస్టులు గందరగోళంగా ఉంటాయి. మేం ప్రకటించే లిస్టులో తప్పులు ఉంటే డీఇఓ వద్దకు వెళ్లి సరిచేసుకోవచ్చు. వచ్చే మంత్రివర్గ సమావేశం నాటికి టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెస్తాం. అది కూడా పూర్తి పారదర్శకంగా చేస్తున్నాం. టీచర్ల బదిలీల్లో ఎవరివద్దకు పైరవీలకు వెళ్లాల్సిన పనిలేదు. విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులది కీలకపాత్ర. లేనిపోని యాప్‌లు, రాజకీయ జోక్యం వల్ల వారు విద్యార్థులకు సరిగా చదువు చెప్పలేకపోతున్నారు. గత ప్రభుత్వం పెద్దపెద్ద మాటలు చెప్పింది. మాజీ సీఎంకు ఆత్మతో మాట్లాడటం ఇష్టం. ఆత్మలతో మాట్లాడి ఐబి, సిబిఎస్ఇ, టోఫెల్ అంటూ అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారు. ఐబి స్కూళ్లు పెట్టకుండానే కేవలం రిపోర్టు తేవడానికి రూ.5కోట్లు ఖర్చుపెట్టారు. టోఫెల్ అమలు చేయలేదు. సిబిఎస్ఇ మోడల్ మాక్ ఎగ్జామినేషన్ పెడితే 90శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇందులో బాలికలు ఫెయిల్ అయితే ఆ ప్రభావం సామాజిక సమస్యగా తలెత్తుతుంది. చదువు మధ్యలో ఆపేసి వారికి పెళ్లిళ్లు చేస్తారు. అందుకే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలను సిద్ధం చేసి మూడేళ్ల తర్వాత సిబిఎస్ఇ అమలు చేద్దామని నేను చెప్పారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి వన్ క్లాస్ – వన్ టీచర్ ఉండాలని మేం భావిస్తున్నాం. ప్రతి పంచాయితీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ప్రస్తుతం వన్ క్లాస్ – వన్ టీచర్ ఉన్న పాఠశాలలు కేవలం 1400మాత్రమే ఉన్నాయి. సంస్కరణల తర్వాత 10వేలకు పెరుగుతాయని మంత్రి లోకేష్ తెలిపారు.

### మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు

కరిక్యులమ్ మార్పుల్లో ముఖ్యంగా మహిళల పట్ల గౌరవం పెంచేలా చర్యలు చేపడుతున్నాం. 1,2 తరగతుల టెక్స్ట్ బుక్స్‌లో ఇంటిపనుల ఫోటోల్లో మహిళలు, పురుషులు చెరిసగం ఉండేలా చేశాం. అన్నిపనుల్లో సమానమనే భావన రావాల్సి ఉంది. సినిమాల్లో కూడా ఇటువంటి మార్పు రావాలి. గాజులు తొడుక్కున్నారా, చీరకట్టుకున్నారా అనే మాటలు పోవాలి. గతంలో మంత్రులు కూడా చిన్నచూపుతో మాట్లాడారు. అటువంటివి పోతేనే సమాజంలో మార్పు వస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియం వచ్చింది. ఉపాధ్యాయులకు శిక్షణఇస్తున్నాం. టెక్స్ట్ బుక్స్‌లో కూడా ఇంగ్లీషు, తెలుగు రెండూ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎయిడెడ్ వ్యవస్థ గందరగోళంగా ఉంది. దీనికి శాశ్వతమైన పరిష్కారం తేవాలని భావిస్తున్నాం. ఇందుకు ప్రత్యేక పాలసీ రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెస్తాం

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేసి రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తాం. టీచర్ ట్రైనింగ్‌కు వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూట్ అమరావతిలో పెట్టాలని భావిస్తున్నాం. దీనిపై మంత్రి నారాయణతో చర్చించాం. ఇతర రాష్ట్రాలు, దేశాలనుంచి ఇక్కడకు వచ్చి ట్రైనింగ్ తీసుకునేలా ప్రతిష్టాత్మకమైన సంస్థను ఏర్పాటుచేస్తాం. సంస్కరణల అమలును ఈ ఏడాది జూన్ కల్లా పూర్తిచేస్తాం. నైతిక విలువలతో కూడిన విద్యావిధానానికి శ్రీకారం చుట్టబోతున్నాం. ఇందుకోసం ప్రముఖ ఆధ్యాత్మకవేత్త చాగంటి కోటేశ్వరరావు నేతృత్వంలో నైతికతపై పాఠ్యంశాలు తయారవుతున్నాయి. లింగసమానత్వంపై కూడా పాఠ్యాంశాలు రూపొందిస్తున్నాం. రాజ్యాంగ దినోత్సవం నాడు పిల్లలకు అర్థమయ్యేలా బాల రాజ్యాంగం తయారుచేసి అందించాలని నిర్ణయించాం. ఈ ఏడాది నుంచే అమలు చేస్తాం. వచ్చే నాలుగేళ్లు కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై శ్రద్ధ పెట్టి, అందరి సహకారంతో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తేవాలనే కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

---

### అనారోగ్యంతోనే అసెంబ్లీకి మంత్రి నిమ్మల..

## సస్పెండ్ చేయించాలా అని చమత్కరించిన మంత్రి లోకేష్



- విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని స్పీకర్‌కు వినతి
- శాసనసభలో, వెలుపల రామానాయుడుపై లోకేష్ ఆప్యాయత

అమరావతి(చైతన్యరథం): అసెంబ్లీలో శుక్రవారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతోనే సభకు రావటంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అప్యాయతతో కూడిన మందలింపు ధోరణిలో మాట్లాడారు. కేవలం పనిపైనే కాకుండా కాస్త ఆరోగ్యంపై కూడా శ్రద్ధవహించాలని సలహా ఇచ్చారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నిమ్మల జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని లోకేష్ ప్రస్తావిస్తూ... రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరడంతో శాసనసభలో నవ్వుల పువ్వులు విరిశాయి. విశ్రాంతి తీసుకుంటారా లేక సభ నుంచి సస్పెండ్ చేయించమంటారా అంటూ లోకేష్ చమత్కరించారు.

ఆ తర్వాత అసెంబ్లీ లాబీల్లో మంత్రి రామానాయుడు ఎదురుపడినపుడు ఆయన ఆరోగ్యంపై లోకేష్ వాకబు చేస్తూ... ఒక చేతికి కాన్యులా (సెలైన్ ఎక్కించేందుకు వీలుగా చేతికి ఏర్పాటుచేసే పరికరం) పెట్టుకుని, మరో చేతిలో కాగితాలు పట్టుకుని తిరుగుతూనే ఉంటే ఆరోగ్యం ఏం కావాలని ఆప్యాయంగా ప్రశ్నించారు. ముందురోజు మీద ఆరోగ్యం బాగానే ఉంది, అందుకే వచ్చానని రామానాయుడు సమాధానమిచ్చారు. మాట వినకుంటే నా యాపిల్ వాచ్‌ని మీ చేతికి పెట్టి నేనే స్వయంగా మీ నిద్రను నేనే మానిటర్ చేస్తానని లోకేష్ చెప్పడంతో సభ అయ్యాక మీ మాట ప్రకారమే విశ్రాంతి తీసుకుంటానని రామానాయుడు అన్నారు.

# ఆర్‌ఈ రంగంలో కొత్త శకం!

- టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం
- పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49 వేల కోట్ల పెట్టుబడులు
- రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీపీఆర్ఈఎల్ ఎంఓయూ



అమరావతి(చైతన్యరథం): భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో పేరెన్నికగన్న టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఏపీ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయుపై శుక్రవారం సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్(టీపీఆర్ఈఎల్), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన (ఆర్ఈ) అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. ఇందులో భాగంగా సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సుమారు 49వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వస్తాయి. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల్లో టాటా రెన్యువబుల్ ఎనర్జీ అగ్రస్థానంలో నిలవనుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు దోహదపడటమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తూ వారి జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసీఈ) పాలసీలో భాగంగా టాటా రెన్యువబుల్‌కు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది.

## ఇదో మైలురాయి: మంత్రి లోకేష్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్సఫర్మేషన్‌ను వేగవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యువబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఏపీ ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలకు ఈ ఎంఓయు దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో క్లీన్ ఎనర్జీ రంగంలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. స్థలం గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పనలో టాటా రెన్యువబుల్ సంస్థకు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (NREDCAP) మద్దతునిస్తుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. భారతదేశం క్లీన్ ఎనర్జీ మిషన్‌కు మద్దతు ఇవ్వడంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

టాటా రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ దీపేష్ నందా మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో మా నైపుణ్యం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు ఈ ఒప్పందం మద్దతునిస్తుంది. 7 గిగావాట్ల వరకు స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల పునరుత్పాదక ఇంధన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ స్థానం మరింత బలోపేతమవుతుంది. భారతదేశ పునరుత్పాదక ఇంధనరంగంలో స్థిరమైన లక్ష్యాలకు దోహదపడుతుంది. రాష్ట్ర సామాజిక–ఆర్థిక వృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు సహాయకారిగా నిలుస్తుందని దీపేష్ నందా చెప్పారు. ఈ కార్యక్రమంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ సీఎఫ్ఓ అమిత్ మిమానీ, గ్రూప్ హెడ్ (ప్లానింగ్ రెన్యువబుల్స్) తాహేర్ లోకానంద్ వాలా, లీడ్ (స్ట్రాటజీ) గరిమా చౌదరి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, NREDCAP ఎండి కమలాకర్ బాబు, జనరల్ మేనేజర్ (విండ్, సోలార్) కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐతో పాలనలో వేగం

- వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- సాంకేతికత సాయంతో పాలనా సామర్థ్యం మెరుగు
- పౌరసేవలు సులభతరం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాల నడుమ ఎంఓయూ



అమరావతి (చైతన్యరథం): పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్‌ఫర్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్ ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఏఐ, డ్రోన్స్, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఏపీ ప్రభుత్వం తరపున ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, వాద్వానీ ఫౌండేషన్ తరపున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (డబ్ల్యుజీడీటీ) సీఈఓ ప్రకాశ్ కుమార్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పాలనా ఆవిష్కరణలకు ఒక బెంచ్ మార్కుగా మారనుంది. విధాన రూపకల్పన,డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం కృత్రిమ మేధ,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ద్వారా మెరుగైన పౌరసేవల పంపిణీకి తాజా ఒప్పందం మార్గం సుగమం చేస్తుంది.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఏఐ వినియోగం ద్వారా పౌరసేవలు, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచే క్రమంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఏఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించడానికి, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని లోకేష్ చెప్పారు.

వాద్వానీ ఫౌండేషన్ డబ్ల్యుజీడీటీ సీఈఓ ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ... పాలనా పరివర్తనలో ఒక మార్గదర్శక దశను ఏఐ వినియోగంతో రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో నైపుణ్యాలు పెంపొందించి తద్వారా పౌరసేవలను మెరుగుపర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## ఎంవోయూ ముఖ్యాంశాలు

1. డ్రైవింగ్ సర్వీస్ డెలివరీ ట్రాన్స్‌ఫర్మేషన్ – పాలనా ఫలితాలను మెరుగుపరచడానికి,సేవా సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ అంతరాన్ని భర్తీచేయడానికి ఇప్పటికే ఉన్న అప్లికేషన్లలో ఏఐని ఇంటిగ్రేట్ చేయడం.
2. పాలసీల రూపకల్పనలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం–డేటా విశ్లేషణ ద్వారా ఉత్పన్నమయ్యే లోతైన అంతర్దృష్టితో విధాన నిర్ణయాలను మెరుగుపర్చి తద్వారా పాలనలో సులభతర విధానాలను అమలుచేయడం.
3. ప్రోగ్రామ్‌లు, స్కీమ్‌ల సమీక్ష – ప్రస్తుతమున్న ప్రభుత్వ కార్యక్రమాలు,పథకాలను ఆప్టిమైజ్ చేయడానికి ఏఐ, డిజిటల్ పరిష్కారాలను వర్తింపజేయడం, వాటిని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పౌర కేంద్రీకృతంగా మార్చడం.

ప్రభుత్వ పాలనా సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో ఇది కీలకమైన ముందడుగు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థ పునర్నిర్మాణానికి ఈ నూతన విధానాలను అమలుచేస్తారు.పరిపాలనలో డిజిటల్ పరివర్తన కోసం ఏఐని ఉపయోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యంతో ఏఐ బూట్ క్యాంప్ ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేస్తుంది. రాష్ట్రవ్యాప్త డిజిటల్ లెర్నింగ్ యాక్సెస్‌లో భాగంగా ఏఐ ఆధారిత ఆన్‌లైన్ కోర్సులు, అభ్యాస వనరులను ఈ నూతన విధానంలో ప్రభుత్వం వినియోగిస్తుంది.కృత్రిమ మేధ,అభివృద్ధి చెందుతున్న సాంకేతిక విద్యను అన్నిస్థాయిల్లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉంచుతుంది. ఆంధ్రప్రదేశ్ పాలనా చట్రంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా స్వీకరించడం, ప్రభావాన్ని నిర్ధారించడానికి ఏపీ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా తమ నైపుణ్యం, వనరులను పెట్టుబడిగా పెడతాయి.

# సీజనల్ హాస్టళ్లను మెరుగుపరుస్తాం

## వలసల నివారణకు చర్యలు - అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): కర్నూలు జిల్లాలో వలసల నివారణకు చర్యలు తీసుకుంటామని, సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుపరుస్తామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శాసనసభలో శుక్రవారం సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. యువగళం పాదయాత్ర ఆలూరు, ఆదోనిలో కొనసాగుతున్నపుడు కుటుంబాలు మూకుమ్మడిగా వలసల వెళ్లడం చూశానన్నారు. ఒకే వాహనంపై 200 మంది వెళ్లడం గమనించాను. అవన్నీ చూశాక ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి, సాగు, తాగునీరు ఇస్తామని హామీ ఇచ్చాను.

ఇచ్చిన మాట ప్రకారం సాగు, తాగునీరు ఇచ్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. నంద్యాల తర్వాత నేను కర్నూలుకు పాదయాత్రకు వెళ్లాను. రెండు ప్రాంతాల నడుమ ఎంతో వ్యత్యాసం కన్పించింది. కర్నూలు జిల్లాలో శివారు ప్రాంతాలకు సైతం సాగు, తాగునీరు అందించడమే మా లక్ష్యం. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో రెండుసార్లు చర్చించాను. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, లిటరసీలో కర్నూలు వెనుకబడి ఉందన్నది వాస్తవం. అందుకే రాబోయే డీఎస్సీలో కర్నూలుకు ఎక్కువమంది ఉపాధ్యాయులు రాబోతున్నారు. విద్యార్థులకు అపార్ ఐడిని కేంద్రం తప్పనిసరి చేస్తోంది. కేజీ నుంచి పీజీ వరకు ఒక కంట్రోల్ రూమ్ పెట్టి విద్యార్థులను ట్రాక్ చేస్తాం, ఇందుకు అవసరమైన ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను తయారు చేస్తున్నాం. విద్యార్థుల్లో ఒక్కరు కూడా డ్రాపవుట్ కాకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. సీజనల్ హాస్టల్స్‌కు సంబంధించి కేవలం భోజనం పెట్టడానికి మాత్రమే అవకాశం ఉంది, హాస్టల్ వసతులు లేవు. కరువు ప్రాంతాల్లో ప్రజలు వేరేచోటకు వలసలు వెళ్లిన సమయంలో అక్కడ ప్రవేశాలు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. హాస్టళ్ల పనితీరు, విద్యార్థుల ట్రాకింగ్ ఉంటేనే డ్రాపవుట్స్ తగ్గుతాయి. రాష్ట్రంలో 2024-25లో 121 సీజనల్



హాస్టళ్లు ఉండగా, వాటిలో 6,040 మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించాం. ఇందుకోసం 6.04కోట్లు ఖర్చు పెడుతున్నాం. సీజనల్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పటివరకు ప్రణాళికాబద్ధంగా లేదు. వివిధ సంవత్సరాల్లో ఎక్కువ, తక్కువలు ఉన్నాయి. పిల్లలకు మెరుగైన విద్య అందించాలన్నదే మా లక్ష్యం. పిల్లల వలసల నివారణకు గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుదలకు అసెంబ్లీ అయ్యాక శాసనసభ్యులతో చర్చిస్తాం. హాస్టళ్ల పనితీరు, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, స్టూడెంట్ టీచర్ రేషియో మెరుగుదలకు వచ్చే మూడేళ్లు కలసి పనిచేద్దాం. బీసీ, ఎస్సీ హాస్టళ్లను కన్వర్జెన్స్ చేసి సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటాం. రాబోయే మూడేళ్లలో హాస్టళ్ల పనితీరులో మార్పు తెస్తాం. సీజనల్ హాస్టళ్లకు సంబంధించి పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి, ఏ మీడియాలో వచ్చినా సీరియస్‌గా తీసుకుంటున్నాం. రాబోయే రెండు, మూడునెలల్లో సీజనల్ హాస్టళ్ల పనితీరులో మార్పును గమనిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ చొరవ

# పెదవడ్లపూడి ఎత్తిపోతల పథకం పూర్తి




- త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ప్రారంభం
- ట్రయల్ రన్ వేసి మోటార్లు, పంపుల పనితీరును పరిశీలించిన అధికారులు
- వైసీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఎత్తిపోతల పథకం
- ఐదు సంవత్సరాల్లో 30శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయిన వైసీపీ
- అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించిన మంత్రి లోకేష్
- నారా లోకేష్ కృషి పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు, రైతులు







మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో పలు అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయి. వైసీపీ పాలనలో నిధుల లేమితో నిలిచిపోయిన పెదవడ్లపూడి హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకం మంత్రి నారా లోకేష్ చొరవతో పూర్తయింది. దీంతో మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామంలో ఉన్న హైలెవెల్ కెనాల్ ఎత్తిపోతల పథకం త్వరలోనే మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా పారంభం కానుంది. శుక్రవారం ఎత్తిపోతల పథకం వద్ద ట్రయల్ రన్ వేసి మోటార్లు, పంపుల పనితీరును అధికారులు పరిశీలించారు. పైపుల ద్వారా సాగునీటిని దిగువకు విడుదల చేసి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో 9 కోట్ల రూపాయలతో 70 శాతం పనులను పూర్తిచేయగా వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేయకపోవడంతో మిగిలిన 30 శాతం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసింది. ఐదు సంవత్సరాలలో 30శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయింది. దీనితో ఐదు సంవత్సరాలు పాటు రైతులు అనేక ఇబ్బందులు పడటంతో పాటు ఆర్థికంగా నష్టపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేష్ ఆ ప్రాంత రైతులకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు నెలల్లోనే ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేశారు. దీంతో ఆ ప్రాంత రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 2018లో 9కోట్ల రూపాయల అంచనాతో పనులు ప్రారంభించగా. ఇప్పుడు ఆ అంచనా రూ.14.88 కోట్లకు చేరుకున్నప్పటికీ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిల బెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ నుంచి త్వరితగతిన నిధులు మంజూరు చేయించి ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేయించారు. ఈ సందర్భంగా ఎస్.సి వెంకటరత్నం మాట్లాడుతూ త్వరలో మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా హైలెవల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలోని 15 గ్రామాల్లో ఉన్న 25,344 ఎకరాలకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ అనిల్ కుమార్, జేఈ సుభాషిని, ఐడీసీ ఏఈ గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.







# మహిళలకు చంద్రబాబు ఆర్థిక భరోసా

- కూటమి ప్రభుత్వంతో బీసీలకు పూర్వవైభం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల సంక్షేమానికి పెద్దపీట
- రూ.1000 కోట్లతో ఆదరణ పున:ప్రారంభం
- నేడు లక్ష మంది మహిళలకు కుట్టు శిక్షణ ప్రారంభం
- త్వరలో ఉచిత ఆన్‌లైన్ డీఎస్సీ కోచింగ్
- బీసీలను, కాపులను మోసం చేసిన జగన్
- అసెంబ్లీలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో బీసీలకు మరోసారి పూర్వ వైభవం వచ్చిందని, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఆయన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. బీసీ బిడ్డలు, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి ప్రభుత్వం ఏ మేరకు సాయమందిస్తున్నదన్న సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి సవిత శుక్రవారం సమాధానం ఇచ్చారు. గతేడాది బడ్జెట్‌లో ఈడబ్ల్యూఎస్‌లోని వివిధ వర్గాలకు సీఎం చంద్రబాబునాయుడు రూ.10,273 కోట్లు కేటాయించారన్నారు. అందులో స్వయం ఉపాధి,ఇతర పథకాల కోసం రూ.7,097.69 కోట్లు విడుదలచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

## హాస్టళ్ల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం

గత ప్రభుత్వ హయాంలో బీసీ హాస్టళ్లు, గురుకులాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులుపాలయ్యారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఐదేళ్ల నుంచి హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. ఇదే విషయం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సొంత నిధులతో హాస్టళ్లను మరమ్మతులుచేయించుకున్నారన్నారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాలో హాస్టళ్ల మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి హాస్టళ్ల విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించబోతున్నామన్నారు.ఇదే విషయమై ఇప్పటికే రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించినవిషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

## త్వరలో ఉచిత ఆన్‌లైన్ డీఎస్సీ కోచింగ్

బీసీ బిడ్డల విద్యకు, ఉద్యోగావకాశాలకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. అత్యధిక మంది బీసీ బిడ్డలు ఉపాధ్యాయ పోస్టుల సాధించాలన్న లక్ష్యంతో ఉచిత డీఎస్సీ కోచింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 26 జిల్లాలో ఉన్న బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 7,200లమంది బీసీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేస్తున్నామన్నారు.ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూడా అందజేస్తున్నామన్నారు. త్వరలో ఆన్‌లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభించబోతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఆన్‌లైన్ ఉచిత



డీఎస్సీ కోచింగ్ ద్వారా మహిళా అభ్యర్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు.

## బీసీలకు మరోసారి పూర్వ వైభవం

గత ప్రభుత్వ హయాంలో బీసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి బీసీలంతా అండగా నిలిచారన్నారు. బీసీలకు మరోసారి పూర్వ వైభవం ప్రారంభమైందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌ను రూ.3,22,359 కోట్లతో రూపొందిస్తే..అందులో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు గత బడ్జెట్ లో బీసీలకు స్వయం ఉపాధి కోసం రూ.1977 కోట్లు వెచ్చించామని గుర్తు చేశారు.

## ఆదరణ పథకం పున:ప్రారంభం

కుల వృత్తులకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని పున:ప్రారంభించనున్నట్లు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో లక్ష మందికి పైగా మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలు వారి సొంత కాళ్లమీద నిలబడాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

## బీసీలను, కాపులను మోసం చేసిన జగన్

నా బీసీలు... నా కాపులు... అంటూ కులాలను వినియోగించుకుని జగన్ వారిని మోసం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. బటన్ నొక్కడం తప్ప, బీసీలకు ఎటువంటి స్వయం ఉపాధి పథకాలు అందించలేదని అన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డలు చదువుకునే హాస్టళ్లను, గురుకులాలను జగన్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయన్నారు. గత ప్రభుత్వంలో పులివెందులలో మంజూరు చేసిన ఎంజేపీ స్కూల్‌ను కూడా పూర్తి చేయలేక అసంపూర్తిగా విడిచిపెట్టేశారని ఎద్దేవా చేశారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 25 గురుకుల పాఠశాలలు మంజూరు చేసి, నిధులు కేటాయించామన్నారు. వాటిలో 6 భవనాలు 60 నుంచి 80 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందన్నారు. రంగులు మార్చడం అలవాటున్న జగన్ రెడ్డి...ఆ భవనాలను నిర్మించి తనకు నచ్చిన ఫొటోలు, రంగులు వేసుకుని నిర్మించి ఉంటే బాగుండేదన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబుకు తెలపగానే అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని మంత్రి గుర్తు చేశారు. బీసీ హాస్టళ్లకు మరమ్మతులకు కూడా నిధులు మంజూరు చేశారని మంత్రి సవిత తెలిపారు.

# భవిష్యత్తులోనూ విద్యుత్ చార్జీలను పెంచబోం

- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ
- 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చార్జీలు పెంచలేదు
- 2022-24 మధ్య వైసీపీ ప్రభుత్వం రూ.15 వేల కోట్లు భారం మోపింది
- గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను విచ్ఛిన్నం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదని మరోసారి సభా ముఖంగా స్పష్టం చేశారు. అసెంబ్లీలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు శుక్రవారం విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ చార్జీలను వైసీపీ నాయకులే పెంచి, వాటిపై వాళ్లే ధర్నాలు చేసి, సభలో ఏమీ తెలియనట్టు ప్రశ్నలు అడుగుతున్నారని మండిపడ్డారు. ఇదొక వింత సాంప్రదాయమని పేర్కొన్నారు. వారం రోజులు తిరగక ముందే మండలిలో అడిగిన ప్రశ్నలే.. మళ్లీ అసెంబ్లీలో అడిగి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంతో వైసీపీ సభ్యులు సభకు రాకపోయినా సరే... ప్రభుత్వం తరపు నుంచి బాధ్యతాయుతంగా సభ్యులు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమాధానం ఇస్తున్నామని తెలిపారు.

2022-23, 2023-24 ఏడాదికి గాను వైసీపీ ప్రభుత్వం ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం మోపిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గతంలో 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. నాడు టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని చెప్పిన మంత్రి... గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని స్పష్టం చేశారు. జగన్ అనాలోచిత చర్యలతో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని వైసీపీ నాయకులపై మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని పేర్కొన్న మంత్రి గొట్టిపాటి... గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసిన వైసీపీ ప్రభుత్వం వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గత ప్రభుత్వం ఏపీ జెన్కోను నిర్వీర్యం చేసిందని మంత్రి స్పష్టం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెన్ కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ... విద్యుత్ కొనుగోళ్లు తగ్గించినట్లు మంత్రి స్పష్టం తెలిపారు.

# విచారణ నివేదిక రాగానే టీడీఆర్ బాండ్ల అక్రమాలపై చర్యలు

**- అసెంబ్లీలో మంత్రి నారాయణ**



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్ల జారీలో అనేక అక్రమాలు జరిగాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వీటిపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నకు శుక్రవారం మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖపట్నంలో టీడీఆర్ బాండ్ల జారీలో జరిగిన అక్రమాలపై రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో పాటు సీఐడీ విచారణ కొనసాగుతోందన్నారు. విచారణ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. టీడీఆర్ బాండ్ల జారీలో ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు జరిగాయన్నారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువైన బాండ్లు ఇవ్వాల్సి ఉండగా రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేసారని తెలిపారు. రూరల్ ఏరియాలో భూమి ఇచ్చి పట్టణంలో ఉన్న ఇంటి అడ్రస్ ఇవ్వడంతో ఆ ఇంటి స్థలం విలువ ఆధారంగా బాండ్లు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా తిరుపతిలో రూ.170.99 కోట్ల విలువైన 29 బాండ్లు జారీ చేసారన్నారు. గత ప్రభుత్వంలో టీడీఆర్‌ల బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు నెలల పాటు టీడీఆర్ బాండ్లు నిలిపివేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్ బాండ్ల జారీ పెండింగ్‌లో ఉందన్నారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలతో పాటు అన్ని అంశాలపై మూడు నెలల్లో స్పష్టత ఇస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## ఎన్టీఆర్ భవన్‌లో 'ప్రజావేదిక' ఇక వారంలో ఐదు రోజులే

**- శనివారం ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాల్లో నిర్వహణ**

అమరావతి(చైతన్యరథం):మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఇక నుంచి శనివారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించబోరని ఎమ్మెల్సీ, కేంద్రకార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తెలియజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రతీరోజు(ఆదివారం మినహా) ప్రజా సమస్యల పరిష్కారార్థం 'ప్రజావేదిక' నిర్వహిస్తున్నారు. అయితే ఈనెల 10వ తేదీ(సోమవారం) నుండి వారంలో ఐదు రోజులు (సోమవారం నుండి శుక్రవారం వరకు) మాత్రమే ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతీ శనివారం ఎమ్మెల్యేల ఆధ్వర్యాన వారి, వారి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు 'ప్రజావేదిక' కార్యక్రమం నిర్వహిస్తారు. ఈమార్పును రాష్ట్రప్రజలు, టీడీపీ శ్రేణులు గమనించగలరని ఒకప్రకటనలో అశోక్‌బాబు కోరారు.

# గోరకల్లుకు జగన్ ఘోర అన్యాయం

- పనులు పూర్తి కాకుండానే ప్రీక్లోజర్ చేసిన దుర్మార్గుడు
- అత్యవసర పనులు చేపట్టి త్వరలోనే పూర్తిచేస్తాం
- అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గోరకల్లు రిజర్వాయర్‌కు నిధులు కేటాయించలేక 2020 జూలైలో నాటి జగన్ ప్రభుత్వం అత్యవసర పనులను సైతం ప్రీ క్లోజర్ చేసిందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన మంత్రి.. నాడు 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో రూ.110 కోట్లతో గోరకల్లు రిజర్వాయర్ పనులు చేశామని, తమ హయాంలో రిజర్వాయర్ పనులు 91శాతం పూర్తయ్యాయని వివరించారు.

గోరకల్లు రిజర్వాయర్ నిండితేనే కడపకు, పులివెందులకు కృష్ణా జలాలు వెళ్తాయని, అంతేకాకుండా, గాలేరు-నగరి సుజల ప్రవంతికి, గండికోట, అవుకు, చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లకు నీరందించే ఈ రిజర్వాయర్ ప్రాధాన్యతను జగన్ గుర్తించపోవడం దురదృష్టకరం అన్నారు. రిజర్వాయర్ కోసం చేపట్టాల్సిన అత్యవసర పనులు ప్రీక్లోజర్ చేస్తూ, రాబోయే 5ఏళ్ళు కూడా పనులుచేయడానికి వీలులేకుండా చేయడం దుర్మార్గం అని, ఇది రాయలసీమకు జగన్ చేసిన తీరని ద్రోహం అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రిజర్వాయర్‌లో చేపట్టాల్సిన పనులపై పరిశీలన చేస్తే ఎక్కడి పనులు అక్కడే అసంపూర్తిగా మిగిలిపోయినట్లు తేలిందన్నారు. ఈ ఏడాది రిజర్వాయర్ నిర్వహణకు ఇప్పటికే కోటి రెండు లక్షల రూపాయల నిధులు కేటాయించి పనులు చేపట్టామని, అదేవిధంగా రిజర్వాయర్‌లో చేపట్టాల్సిన అత్యవసర పనుల కోసం 99కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించామని స్పష్టం చేశారు. నిధులు మంజూరు కాగానే గోరకల్లు రిజర్వాయర్‌లో చేయాల్సిన అత్యవసర పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని వివరించారు.

## వంశధార లిఫ్ట్ పనులు ప్రారంభిస్తాం

ఆర్థిక పరిస్థితి అత్యంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపకరించే ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. శాసనమండలిలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన పనుల తాలూకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామన్నారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.176 కోట్లు అంచనా కాగా రూ.141.17 కోట్లు వాస్తవవ్యయంగా ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం అన్నిచోట్ల చేసినట్లే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు కూడా బిల్లులు చెల్లించకపోవడంవల్ల కాంట్రాక్టు ఏజెన్సీలు పనులు నిలిపివేశాయన్నారు. వారందరితో ఇటీవలే మాట్లాడి కొంతవరకు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి పనులు చేసేందుకు ఒప్పించామన్నారు. వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని మంత్రి రామానాయుడు వివరించారు.

## నేరడి బ్యారేజీ వివాదం కొలిక్కి తెస్తాం

శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఎంతో ఉపకరించే నేరడి బ్యారేజీ సంబంధించి ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మధ్య ఉన్న కోర్టు వివాదాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. 1961ప్రాంతంలో ఈ బ్యారేజీకి రూపకల్పన చేయగా, ఇందుకు ఒడిశా రాష్ట్రంలోని 106ఎకరాలు అవసరం కాగా వారిని ఒప్పించి ఒప్పందం చేసుకున్నట్లు మంత్రి చెప్పారు. వరద ఉధృతి, పెరిగిన నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు డిజైన్ మార్చారన్నారు. ఇందుకు ఒడిశా రాష్ట్రంలోని మరో 1200 ఎకరాలు కావాల్సి వచ్చిందన్నారు.

ఈ మేర భూములు ఇచ్చేందుకు ఒడిశా ప్రభుత్వం నిరాకరించడంతో మన ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ఈ దశలో ఒడిశా ప్రభుత్వం కోర్టుకు వెళ్ళగా... మనకు అనుకూలంగా తీర్పు ఇస్తూ వంశధార జలవివాద ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా పరిష్కరించుకోమని డైరెక్షన్ ఇచ్చిందన్నారు. దీనిపై ఒడిశా ప్రభుత్వం సుప్రీం కోర్టులో మూడు రిట్ పిటిషన్లు వేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీం కోర్టులో ఉంది. ఈ నెలలో వీటిపై విచారణ జరగనుంది. ఇందుకు మన ప్రభుత్వం తరపున సమర్థులైన న్యాయవాదుల్ని పెట్టి వాదించబోతున్నాం. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని ఇరు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సానుకూల దృక్పథంలో పరిష్కరించడానికి సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరనున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# జిల్లాల పున:వ్యవస్థీకరణ ప్రతిపాదనలు లేవు

- పరిశీలనలో అద్దంకి, మడకశిర రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు
- కొత్త జిల్లాల ఏర్పాటును గందరగోళంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం
- శాసనమండలిలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): ప్రస్తుతానికి జిల్లాల పున:వ్యవస్థీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వద్ద గానీ, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ పరిశీలనలో గానీ ఎటువంటి ప్రతిపాదనలు లేవని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లాల పున:వ్యవస్థీకరణపై సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధాన మిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి రెండు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె మూడు రెవెన్యూ డివిజన్లను సవరించి అద్దంకి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆ జిల్లా కలెక్టర్ నుండి ప్రతిపాదన వచ్చిందన్నారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలంటూ ఆ జిల్లా కలెక్టర్ నుండి కూడా నివేదిక వచ్చిందని చెప్పారు. ఈ రెండు డివిజన్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. కాగా ఎమ్మిగనూరు, ఉదయగిరి కేంద్రాలను కూడా రెవెన్యూ డివిజన్లుగా మార్చాలని స్థానిక శాసనసభ్యుల నుండి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో జిల్లాల విభజనను అస్తవ్యస్తంగా చేశారన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా నిర్ణయాలు జరిగిన కారణంగానే... చాలా చోట్ల నిరసనలు జరిగాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో అనేక ప్రజాసమస్యలతోపాటు ఉద్యోగుల ఆందోళన, పీఆర్సీ అంశాలను పక్కదారి పట్టించేందుకే జగన్‌రెడ్డి జిల్లాల విభజనను తెరపైకి తీసుకువచ్చారన్నారు. కనీసం కేబినెట్‌లో కూడా సమగ్రంగా చర్చించకుండా... రాత్రికి రాత్రి నోటిఫికేషన్ విడుదల చెయ్యాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అశాస్త్రీయంగా చేసిన కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రాంతాల మధ్య విభేదాలు తలెత్తే పరిస్థితి తెచ్చారన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు పలు చోట్ల గందరగోళంగా తయారయిందని, భౌగోళికంగానూ ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సంబంధంలేని ప్రాంతానికి మన్యం జిల్లా పేరుపెట్టడం, విజయవాడలో కలిసి ఉన్న ప్రాంతాలను మచిలీపట్నంలో కలపడం, రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టినా.. జిల్లాకేంద్రంగా రాయచోటిని ప్రతిపాదించడం వంటి అనేక గందరగోళాలు చోటు చేసుకున్నాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాలను, డివిజన్లు, మండలాలను ఇష్టానుసారంగా మార్చేశారన్నారు. 2022లోనే కొత్త జిల్లాలపై నిర్ణయం తీసుకున్నప్పటికీ జగన్ రెడ్డి గద్దె దిగేంత వరకు కూడా కొత్త జిల్లా కేంద్రాలను కుర్చీలు, బల్లలు లేకుండానే నడిపారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాల్లో మౌలిక సదుపాయలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.జిల్లాల ఏర్పాటు సమయంలో పారదర్శకంగా, సమగ్రంగా వ్యవహరించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఉద్యమాలు చెలరేగాయన్నారు. ముఖ్యంగా కోనసీమ జిల్లా పేరు మార్పుపై ఆ జిల్లా అంతటా పెచ్చరిల్లిన ఉద్యమం హింసాత్మకంగా మారిందన్నారు. నాలుగు రోజుల పాటు ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపినా పరిస్థితిని అంచనా వేసి హింస చెలరేగకుండా ఆపడంలో అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తప్పుబట్టారు.

## చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

**- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): అనంతపురంలోని చేనేత సహకార సంఘాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ అవకతవకలపై ప్రభుత్వం స్పందించిందని సభకు మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే విచారణ చేపట్టామన్నారు. సొసైటీల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో చేనేతల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. చేనేతల అభివృద్ధికి 2014-19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ మిషన్‌లో భాగంగా సెర్ప్ ఆధ్వర్యంలో రూ.120 కోట్లతో నేతన్నలకు పని కల్పించడంతో పాటు ఆర్థికాభివృద్ధిని కల్పించనున్నామన్నారు. ఈ పథకాన్ని శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్‌హెడీసీ ద్వారా 15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద రూ.5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నామని, ఇందుకోసం బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. 2024-25లో రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. త్రిఫ్ట్, ముద్రా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో చేనేతలకు రూ.138 కోట్లు కేటాయించామన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటు

త్వరలోనే చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా కర్నూలు, విజయనగరం ఎంపీలు తమ నియోజకవర్గాల్లో వీవర్ శాలల ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేశారన్నారు. ఆప్కో ద్వారా నేతన్నలకు చెల్లించాల్సిన బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి డోలా

ఒంగోలు (చైతన్యరథం): ఈ నెల 14న ఒంగోలులోని ప్రకాశం భవనం ప్రాంగణంలో జరగనున్న డా. బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆహ్వాన పత్రికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుక్రవారం ఆవిష్కరించారు. కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డోలాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం నాయకులు కలిశారు.

ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి డోలాను దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఆహ్వానించారు.



# బడ్జెట్లో వైద్య, ఆరోగ్య శాఖకు రూ.19,264 కోట్లు

- గత ప్రభుత్వ కేటాయింపుల కన్నా 30 శాతం అధికం
- రూ.250 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు
- 69 లక్షల మంది విద్యార్థులకు హెల్త్ రికార్డుల రూపకల్పన
- ఆశా వర్కర్లకు అన్ని రాష్ట్రాలకన్నా అత్యధిక వేతనం, గ్రాట్యుటీ
- అసెంబ్లీలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో ఒక్కొక్కటీ రూ. 50 కోట్ల వ్యయంతో 5 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల్ని నిర్మిస్తున్నామని వైద్య, రోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శాసనసభలో తెలిపారు. బడ్జెట్ కేటాయింపులపై జరుగుతున్న చర్చలో శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ గ్రాంట్లు, డిమాండ్లపై మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ తమశాఖకు రూ.19,264 కోట్ల మేర బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు శాసనసభకు, ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్య వాదాలు తెలియచేస్తున్నానన్నారు. గత ప్రభుత్వం ఆఖరు సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా 30శాతం మేర ఇది అధికమన్నారు. ఆరోగ్య, సంపన్న, ఆనంద మయ(హెల్తీ, వెల్తీ, హ్యాపీ) ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు గాను ఆరోగ్యశాఖకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయిం పులు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 9 నెలల్లో వైద్య, ఆరోగ్యశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కంటున్న స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాకారం కావాలంటే రానున్న రోజుల్లో వైద్య, ఆరోగ్యశాఖ బడ్జెట్‌ను మరింత పెంచాలని తాను కోరు తున్నానన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ నుండి ఇంటర్ వరకూ చదువు తున్న దాదాపు 69మంది లక్షల మంది విద్యార్థులకు హెల్త్ రికార్డుల్ని రూపొందించామని మంత్రి వివరిం చారు. దీనిలో 43లక్షల మందికి ఇప్పటికే స్క్రీనింగ్ నిర్వహించామని చెప్పారు. ఎన్సీడి స్క్రీనింగ్లో భాగంగా కోటీ 40లక్షల మందికి వివిధ రోగాలకు సంబంధిం చిన స్క్రీనింగ్ టెస్టుల్ని నిర్వహించామన్నారు. కేవలం హైపర్ టెన్షన్, డయాబెటిస్ వ్యాధులకు మాత్రమే కాక మన రాష్ట్రంలో క్యాన్సర్‌కు సంబంధించి కూడా స్క్రీనిం గ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకూ ఓరల్ క్యాన్సర్‌కు సంబంధించి 31వేల మందికి, బ్రెస్ట్ క్యాన్స ర్లో 30వేల మందికి, సర్వికల్ క్యాన్సర్ కు సంబంధించి 27వేల మంది అనుమానిత రోగులకు స్క్రీనింగ్ నిర్వ హించామని చెప్పారు. సర్వికల్ క్యాన్సర్ అనుమానితు లకు వైద్యాధికారులు మరోసారి పరీక్షలు నిర్వహించిన పుడు 324 మందికి క్యాన్సర్ ఉన్నట్లు తేలిందన్నారు. వీరిని రాష్ట్రవ్యాప్తంగా 19 ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అంకాలజీ యూనిట్లకు రిఫర్ చేసి ప్రివెంటివ్ క్యాన్సర్‌పై చికిత్స అందిస్తున్నామన్నారు. స్టెమీ కార్య క్రమంలో భాగంగా ఒక్కొక్కటీ రూ.45వేల ఖరీదు చేసే ఇంజక్షన్లు ఉచితంగా ఇచ్చి 2,140 మంది ప్రాణాల్ని కాపాడామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఐ-స్క్రీనింగ్ కూడా చేస్తున్నామని చెప్పా రు. ఇప్పటి వరకూ 19.80లక్షల మంది పిల్లలకు ఈ స్క్రీనింగ్ నిర్వహించామని చెప్పారు. ఇందులో 90 వేల మంది పిల్లలకు ఉచితంగా కళ్లజోళ్ళు అందచేశామని వివరించారు. గతంలో పేదలకు అందుబాటులో లేని ఎంఆర్ఐ స్కానింగ్లను కూడా చేస్తున్నట్లు మంత్రి తెలి పారు. 3పుడ్ సేఫ్టీ ల్యాబులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. దీనితో పాటు సేఫ్టీ ఆన్ వీల్స్ పేరుతో 19మొబైల్ వ్యాన్‌లను కూడా అందుబాటులోకి తెచ్చా మని చెప్పారు. అదే విధంగా 24 జిల్లాలలో క్రిటికల్ కేర్ బ్లాక్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటీవలి బడ్జెట్లో కేంద్రం డే కేర్ యూనిట్లను కూడా మంజూరు చేసిందని, వాటి ఏర్పాటుకు కూడా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. గిరిజన ప్రాంతాలయిన బుట్టాయగూడెం, రంపచోడవరం, పార్వతీపురం, డోర్నాల ప్రాంతాలలో ఒక్కో ఆస్పత్రి రు.50 కోట్ల ఖర్చుతో 5 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్



ఆరోగ్య మందిరాలుగా మారిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ.120కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రా నికి కర్నూలులో క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌ను మంజూరు చేస్తే గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు దానిని గాలి కొదిలేసిందని విమర్శించారు. ఇప్పుడు ఈ కేంద్రాన్ని పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని, మరో నెల రోజుల వ్యవధిలో ఈ కేంద్రంలో క్యాన్సర్ వ్యాధికి అధునాతనమైన చికిత్సలు పేదలకు అందుబాటులోకి వస్తాయని మంత్రి చెప్పారు. అదే విధంగా ఆయుష్‌విభాగాన్ని పటిష్ఠ పరిచేందుకు కూడా తమ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఆయన వివ రించారు. వేతనాలు పెంచాలని ఆశా వర్కర్లు కొందరు ధర్నాలు చేస్తున్నారనీ, దేశంలో అన్నిరాష్ట్రాల కన్నా ఎక్కువగా ఏపీలో ఆశాల వర్కర్లకు రూ.10వేల జీతాన్ని ఇస్తున్నామనీ, ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచి, రూ.1.50 లక్షలు గ్రాట్యుటీని మంజూరు చేస్తూ ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకు న్నారన్నారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయాలతో 64,500మంది ఆశా వర్కర్లకు ప్రయోజనం కలుగు తుందన్నారు. అదేవిధంగా వారికి ప్రసవం సమయం లో గతంలో లేని మెటర్నిటీ లీవ్ లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవతోపాటు మందులు, 108 ఎమెర్జెన్సీ సేవలకు సంబంధించి గత ప్రభుత్వం బకాయిలు పెట్టిందన్నా రు. మొత్తం రూ.6,500 కోట్ల మేర బకాయిలు పెట్టి కూటమి ప్రభుత్వంపై భారాన్ని మోపారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య సేవలం దించేలా హైబ్రిడ్ విధానంలో బీమాను అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. కేవలం పేదలకు మాత్రమే కాక మధ్యతరగతి వర్గాల వారికి కూడా ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఈ మేరకు నిర్ణయం ప్రకటించిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు తాను ధన్యవాదాలు తెలియ చేస్తున్నానన్నారు. ఆరోగ్యశాఖలోని ఖాళీలను భర్తీ చేసేం దుకు ఏపీపీఎస్సీ ద్వారా మాత్రమే కాక స్థానిక అవసరా లకు అనుగుణంగా డీఎస్సీల ద్వారా భర్తీ చేసుకునేం దుకు రీజినల్ డైరెక్టర్లకు ఆదేశాలిచ్చామని చెప్పారు. పేదలకు మందులను అందుబాటు ధరల్లో లభ్యమ య్యేందుకు వీలుగా మండలానికి ఒకటి వంతున జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 108 సేవల కోసం కొత్తగా 190 అంబులెన్స్‌లను, అలాగే 53 మహాప్రస్థానం అంబులెన్సులను కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ఈ సేవల విషయంలో గత ప్రభుత్వం అస్మదీయు లకు ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టిందని, వారు నిర్వహిం చిన సేవల్లో 70శాతం మేర ప్రజలకు అందుబాటులోకి రాలేదన్న విషయం ప్రభుత్వ ఆడిట్‌లో బయటపడిందని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ అత్యవసర సేవల విభాగాన్ని గణనీయం గా మెరుగుపర్చి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింద న్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిన 17వైద్యకళాశాలల ఏర్పాటు ప్రక్రియ కేవలం 14శాతం మాత్రమే జరిగిందని, తమ ప్రభు త్వం దీనిని వేగవంతం చేసిందని చెప్పారు. అన్ని ప్రాం తాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభు త్వం వైద్యసేవలను మెరుగుపర్చే ప్రయత్నం చేస్తోందని చెప్పారు.

# రోత రాతలు నమ్మితే నట్టేట మునగడమే!

అబద్దాలతో రోత పత్రిక ఇష్టానుసారం రోత రాతలు రాయడం గర్హనీయం. అవినీతి, అబద్దాలతో పుట్టిన పత్రిక అబద్దాలతోనే బతుకుతుంది. నిత్యం అబద్దాలు, కట్టుకథలు, కాకి లెక్కలతో తనకు అలవాటైన రీతిలోనే అరచేతిలో స్వర్గం చూపిస్తుంది రోత పత్రిక. రాజకీయ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలతో కథనాలు రాస్తున్నారు. నిజాలు దాచి నీచపు రాతలు రాయడం రోత పత్రికకు అలవాటుగా మారింది. నిజానిజాలతో నిమిత్తం లేకుండా పత్రికా విలువలకు తిలోదకాలిచ్చి అరాచకపు రాతలు రాస్తున్నది. నిత్యం రోత రాయడం చూసి ప్రజలు ఛీ కొడుతున్నారు. రోతపత్రిక రాతలు గ్రహించలేనంత అమాయకులు కాదు ప్రజలు.

2024- 25లో 12.94 శాతం వృద్ధిరేటుతో 16.06 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నమోదవుతుందని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సోషియో ఎకనామిక్ సర్వే అంచనా వేసింది. జాతీయ తలసరి ఆదాయం రూ.2,00,162కి మించి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,68,653 నమోదవుతుందని, మార్చి 31తో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరుగాయని వెల్లడించింది. వ్యవసాయరంగం రూ.5.19 లక్షల కోట్ల అదనపు స్థూల విలువను జోడిస్తుందని, సాగులో 15.86 శాతం, మత్స్యరంగంలో 16శాతం వృద్ధి రేటు ఉంటుందని వివరించింది. పారిశ్రామిక రంగం 6.71 శాతం, సేవలరంగం 11.70 శాతం వృద్ధి, కమ్యూనికేషన్ 15.28 శాతం, బ్యాంకింగ్, బీమా రంగాలు 14.61 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసింది. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యాలతో రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థికశక్తిగా మార్చడం, స్థూల ఉత్పత్తిని 2.4 ట్రిలియన్లకు పెంచడం, నిరుద్యోగితను 5.8 శాతం నుంచి 2 శాతం కంటే తగ్గించడం, మహిళా శ్రామశక్తి భాగస్వామ్యాన్ని 80 శాతానికి పెంచడం, 95 శాతం కంటే ఎక్కువమంది శ్రామికులను నైపుణ్యం కలిగిన వారిగా మార్చడం వంటి భారీ నిర్దుష్ట లక్ష్యాలను నిర్దేశించింది. అయినా జగన్ వైఫల్యాలు, చేసిన తప్పులు, పాపాలు, అప్పులు కళ్లముందు వెయ్యి వాట్ల బల్బు వెలుగులో స్పష్టంగా కనిపిస్తున్నా.. జగన్‌దే జనరంజక పాలనని రాయడానికి, బుకాయించడానికి ఎంత బరితెగింపు కావాలి?

సామాజిక ఆర్థిక సర్వేలో వాస్తవాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ రోత పత్రిక విఫలయత్నం చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలోని వివరాలనే వెల్లడిస్తూ జగన్‌దే జనరంజక పాలనంటూ సంబంధం లేని కట్టుకథతో జనాన్ని ఏమార్చేందుకు ప్రయత్నించింది. గత ఐదేళ్లలో రాష్ట్రం గణనీయ ప్రగతి సాధించిందంటూ అబద్దాల కథనాలు వండివార్చింది. నిజంగా అంత జనరంజకమే అయితే గద్దెనుండి జగన్‌రెడ్డిని కిందికి ఎందుకు ఈడ్చారు జనం? జగన్ హయాంలో చేసిన అప్పులు రూ.9.75 లక్షల కోట్లపైనే ఉంటాయని, ఇంకా తవ్వాల్సిన అప్పులు ఉన్నాయంటూ కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. కానీ సామాజిక, ఆర్థిక సర్వేలో వెల్లడించిన అప్పుల వివరాలను మాత్రమే రోతపత్రిక ప్రామాణికంగా తీసుకుంది. అవి కేవలం కేంద్రం అనుమతితో ఎఫ్ఆర్‌బీఎం చట్టానికి లోబడి తెచ్చిన అప్పులు మాత్రమే. అవికాకుండా కేవలం రుణాల కోసమే కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, రూ.లక్షల కోట్ల దొంగ అప్పులు తెచ్చింది వైసీపీ. ఆ దొంగ అప్పులు దాచిపెట్టి, 2024 మార్చి 31నాటికి ప్రభుత్వ అప్పు రూ.4.91లక్షల కోట్లు మాత్రమేనని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ అప్పు రూ.5.64 లక్షల కోట్లకు పెరిగిందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది దొంగ పత్రిక. బడ్జెట్‌లో చూపించకుండానే తీసుకొచ్చిన రుణాల వివరాలను కాగ్ అడిగినా బయట పెట్టకుండా ప్రజల కళ్లుగప్పేందుకు ఎంత మాత్రమూ సిగ్గుపడని జగన్ రోతపత్రిక రాష్ట్ర అప్పు రూ.5.64 లక్షల కోట్లకు పెరిగిందంటూ తప్పుడు కథనం రాసింది. కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.73,000 కోట్ల అప్పులు తేనున్నట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పింది. కానీ జగన్ ప్రభుత్వంలాగా కేంద్రం అనుమతి లేకుండా కార్పొరేషన్‌ను అడ్డంపెట్టుకుని దొంగ అప్పులు తేలేదు కూటమి ప్రభుత్వం. కార్పొరేషన్ల పేరుతో అప్పులుతెచ్చి వాటిని ప్రభుత్వ అవసరాలకు వాడకుండా దారి మళ్లించలేదు. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం. రుణవృద్ధి మాత్రం ఎన్నో రెట్లు ఎక్కువ. ఈ తరహా అప్పులు, ఇలాంటి మార్గాలు ఎక్కడా ఎన్నడూ చూడలేదని ఆర్థిక నిపుణులు విస్తుపోవాల్సిన పరిస్థితి.

గత ఐదేళ్లలో పరిశ్రమలు పారిపోవడమే తప్ప రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమ రాలేదు. పారిశ్రామిక, సేవారంగాలు తిరోగమనంలో ఉన్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ నివేదిక వెల్లడించింది. వ్యవసాయానికి కేంద్రం సహకారంతో అరకొర రైతు భరోసా తప్ప రైతులను ఏవిధంగా ఆదుకోలేదు. వ్యవసాయ రంగంలో వృద్ధి చూపించారు. మత్స్యరంగానికి సంబంధించిన వృద్ధిని చూపించి వ్యవసాయరంగం వృద్ధి సాధించిందని డప్పు కొట్టుకోవడం రోతగా వుంది. ప్రతి ఒక్క రైతుకు తోడుగా నిలిచామని జగన్ బడాయి కబుర్లు ఎలాఉన్నా- రాష్ట్రంలో కడతేరిపోయిన నిస్సహాయ సాగుదారుల బతుకులకు ఎన్సీఆర్బీ గణాంకాలు అద్దంపట్టాయి. జగన్ హయాంలో రెవెన్యూ లోటు రూ.48,000 కోట్లకు చేరగా, కూటమి ప్రభుత్వంలో రెవెన్యూ లోటు రూ.33,000 కోట్లకు తగ్గింది. పాత అప్పులపై అసలు వడ్డీ కలిపి ఏదాదికి రూ.60,000 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి. జగన్ హయాంలో ఎక్కువ వడ్డీరేట్లకి అప్పులు తేవడంవల్లనే ఇప్పుడు రాష్ట్రంపై ఇంతభారం పడింది. మార్కెట్లో 8 శాతానికే అప్పులు దొరుకుతున్నా.. జగన్ హయాంలో 13శాతానికి పైగా వడ్డీకి అప్పులు తెచ్చారు. అయినా కూటమి ప్రభుత్వం రెవెన్యూ లోటును రూ.33 వేల కోట్లకే పరిమితం చేయడం మంచి పరిణామం అంటున్నారు ఆర్థిక నిపుణులు. అయినా రెవెన్యూ లోటు భారీగా పెరిగిందంటూ రోతపత్రిక రోత రాతలు రాయడం సిగ్గు చేటు. తనగురించి లేనిపోని గొప్పలు టముకేసుకుంటూ జనాన్ని ఏమార్చడం, అబద్దాలతో దగా చేయడంవంటి జగన్మాయలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతూనే వున్నాయి. ప్రజలను అనైతికంగా మభ్యపెట్టి, ప్రలోభంలో ముంచి జనాన్ని బులిపించి మరోసారి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు జగన్. అంతా మాయ, మోసం ఆయనది. నమ్మి నాన బోస్తే పుచ్చి బుర్రలయ్యాయన్న చందంగా జగన్ చెప్పే మాటలు, ఆయన రోతపత్రిక రాసే రాతలు జనం నిజమనుకొంటే మరోసారి దుష్పలితాలు, తీరని ఆవేదన బోనస్‌గా దక్కడం ఖాయం.

\- నీరుకొండ ప్రసాద్

## పేదల భూముల్లో

# బుగ్గన అనుచరుల పాగా



- కబ్జా నుండి భూమిని విడిపించాలంటూ బాధితుల విన్నపం
- రాష్ట్ర వ్యాప్తంగా పలు సమస్యలపై తరలివచ్చిన జనం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, సీడ్స్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి





అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాయలంలో శుక్రవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై బాధితులు తరలివచ్చి వినతి పత్రాలు అందజేశారు. భూ కబ్జాలతో పాటు వివిధ సమస్యలపై తరలివచ్చిన బాధితుల నుండి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ సీడ్స్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి అర్జీలు స్వీకరించి వారి సమస్యలపై అధికార్లతో ఫోన్లలో మాట్లాడి వెంటనే అర్జీ దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

– నంద్యాల జిల్లా డోన్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన కామగానికుంట్ల శేషారెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన నానమ్మ గిఫ్ట్ డీడ్ కింద కొంత భూమి ఇచ్చిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రోద్భలంతో కావాలనే ఆ భూమి ఆన్‌లైన్ రికార్డుల నుండి తమ పేరును తొలగించి ఇబ్బంది పెట్టారని.. దయ చేసి తమ భూ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సబ్ డివిజన్ కాకపోయినా సబ్ డివిజన్ అయినట్లు చూపించి తన భూమిని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అనుచరులు ఆక్రమించుకున్నారని.. వారి నుండి తమ భూమిని విడిపించాలని నంద్యాల జిల్లా బేతంచర్లకు చెందిన ఈ ప్రేమ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా మండవల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన సంధ్యారాణి అనే మహిళ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన అన్న తనకు కానుకగా ఇచ్చిన ఇంటిని గ్రామ సర్పంచ్ సురేష్ బాబు ఆక్రమించుకున్నాడని.. అతని నుండి తమ ఇంటిని విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లా ఆల్లూరు మండలం ఆది రాఘవపురం గ్రామానికి చెందిన సీతారావమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త చనిపోయాడని.. ఆయన తరువాత తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని తన పేరుమీదకు మార్చాలని కోరారు.

అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీలో ఉండే కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి సంబంధించిన భూమిని కొనకొండ్ల వెంకటేష్, రమణ, తదితరులు ఆక్రమించుకొన్నారని.. వారి నుండి ఆశ్రమ స్థలాన్ని విడిపించాలని కె. నాగేంద్రాచారి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.

నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బనగానపల్లె గ్రామానికి చెందిన మంచినీళ్ల రత్నమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి.. గతంలో తనకు ప్రభుత్వం స్థలం కేటాయించిందని.. దాన్ని జిల్లా పరిషత్ పాఠశాల నిర్మాణానికి తీసుకోవాలని కోరారు.

కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం నాయనోరి పల్లె గ్రామానికి చెందిన శ్మశాన వాటికను పులివెందులకు చెందిన విశ్వనాథ్ రెడ్డి కబ్జా చేసి తమను బెదిరిస్తున్నాడని. అతనిపై చర్యలు తీసుకొని శ్మశాన వాటికను కబ్జానుండి విడిపించాలని గ్రామానికి చెందిన వ్యక్తులు కోరారు.

తన పేరుమీద ఉన్న బండల ఫ్యాక్టరీని వైసీపీ నేతలు ఆక్రమించుకున్నారని..గత ఐదు సంవత్సరాలుగా వారిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని.. అధికారులు తమ సమస్యను పరిష్కరించేలా చూడాలని నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ కోరారు.

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్ 313/1 లో తమకు 1.97 సెంట్ల భూమి ఉందని.. కాని ఆన్‌లైన్ లో 88 సెంట్లు మాత్రమే నమోదు చేశారని.. దాన్ని సరిచేయాలని విజ్ఞప్తి చేశారు.



# దృశ్యం సినిమాలా వివేకా హత్య కేసు

- కీలకసాక్షి రంగన్న మృతిపై ఎన్నో అనుమానాలు
- ఎఫ్ఐఆర్‌లో ఉన్న ముద్దాయిలను విచారించాలి
- మీడియాతో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి



అమరావతి (చైతన్యరథం): వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దృశ్యం సినిమా మాదిరిగా సాగుతూనే ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి అన్నారు. వివేకానంద రెడ్డి హత్య జరిగి అనేక సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ దోషులకు శిక్ష పడలేదని గుర్తు చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకా హత్యకేసులో కీలక సాక్షి వాచ్‌మెన్ రంగన్న ఇటీవల మృతి చెందడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. పరిటాల రవి హత్య కేసులో వరుస మరణాలు చూసినట్లే వివేకా హత్య కేసులోనూ నిందితుల మరణాలు కొనసాగుతున్నాయి. వివేకా హత్య కేసులో ఇప్పటికే కసనూరు శ్రీనివాస్ రెడ్డి, కువైట్ గంగాధర్ రెడ్డి, డ్రైవర్ నారాయణ, ఈసీ గంగి రెడ్డి, అభిషేక్ రెడ్డి వంటి కీలక సాక్షులు మృతి చెందారు. యువకుడైన అభిషేక్ రెడ్డి నాలుగు నెలలు కోమాలో ఉండి మరణించారు. ఇలా మరణించడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2019లో 'నారసుర రక్త చరిత్ర' అంటూ కట్టుకథలు అల్లి వైసీపీ అధికారంలోకి వచ్చింది. హత్యలు చేయడం, కట్టుకథలు అల్లడం జగన్ రెడ్డికి అలవాటు. పోలీసుల వేధింపులు తట్టుకోలేకే రంగన్న మృతి చెందారని సాక్షి మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని వివేకా హత్య కేసు ముఖ్యసాక్షి రంగన్నను హింసించింది. వివేకాను హత్య చేసి పారిపోయిన నిందితులను కళ్లారా చూశాను అని వాచ్‌మన్ రంగన్న చెప్పిన విషయం కూడా గుర్తు చేసుకోవాలి. వివేకా హత్య అనంతరం సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దస్తగిరి గోడ దూకి పారిపోగా, ఎర్ర గంగిరెడ్డి మాత్రం ప్రధాన ద్వారం ద్వారా బయటకు వచ్చాడు. ఈ విషయం వెల్లడిస్తే చంపేస్తామని బెదిరించారని వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్న వాంగ్మూలమిచ్చారు. ఈ నేపథ్యంలో రంగన్న మృతి ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసులో సాక్షుల మరణాల వెనకున్న మిస్టరీపై సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలు బహిర్గతం చేయాల్సివుంది. 2019లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిఉంటే, ఇప్పటికే దోషులను పట్టుకుని ధర్మాసనం ముందు నిలబెట్టేవారు. రాజకీయ ఆధిపత్యం సొంత బంధువులే వివేకానంద రెడ్డిని హత్య చేశారనే విషయం రాష్ట్రం మొత్తానికి తెలుసునని శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు.

### సాక్షి మీడియాలో తప్పుడు ప్రచారం

ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. వివేకా కుమార్తె సునీత కూడా న్యాయం కోసం న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు. పోలీసుల వేధింపులు తాళలేక, పోలీసుల దెబ్బలకు తట్టుకోలేక వాచ్‌మన్ రంగన్న చనిపోయాడని సాక్షి పత్రికలో రాశారు. వాచ్‌మన్ రంగన్నను వైసీపీ ప్రభుత్వంలో పోలీసులు తీసుకువెళ్లి అనేక రకాలుగా చిత్ర హింసలు పెట్టారు. వైసీపీ నాయకులు చెప్పినట్లుగానే మాట్లాడాలంటూ హింసలు పెట్టిన విషయం వాస్తవం కాదా? కాగా నేడు పోలీసులు వేధించారనడం శుద్ధ అబద్ధం. ప్రజలను మభ్య పెట్టడానికి ఏదంటే అది మాట్లాడడం సబబుకాదు.

వివేకా హత్య జరిగి ఆరు సంవత్సరాలు అవుతోంది. ఇంకా ఎన్ని రోజులు ఈ కేసును సాగదీస్తారు? ఇప్పటికే ఐదారుగురు సాక్షులు చనిపోయారు. చివరికి ఎంతమంది చనిపోతారో తెలియదు. వాచ్‌మన్ రంగన్న మృతదేహానికి పూర్తి స్థాయి పోస్టుమార్టం జరగాలి. ఎక్కడ అనుమానాలకు తావు లేని విధంగా పోస్టుమార్టం జరగాలి. జిల్లా పోలీసు, రాష్ట్రంలో ఉన్న ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా పూర్తి పర్యవేక్షణ చేయాలి. ఈ కేసులో నిజమైన దోషులను పట్టి శిక్షించాలి. వివేకా హత్యకేసు ఎఫ్ఐఆర్‌లో ఉన్న ముద్దాయిలను కూడా రంగన్న మృతి విషయంలో విచారించాలి. ఈ రోజు కొత్తగా పోలీసుల వేధింపులు తట్టుకోలేక రంగన్న చనిపోయాడు అని మాట్లాడడం అవివేకం. అభూత కల్పనలతో అబద్దాలను నిజాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. సాక్షి మీడియాలో కట్టుకథలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయనే విషయాన్ని వైసీపీ వాళ్ళు గ్రహించాలి.

ఈ కేసులో కీలక సాక్షి, వైఎస్సార్ కుటుంబానికి చెందిన జగన్ దగ్గరి బంధువు అభిషేక్ రెడ్డి కూడా ఇటీవలే హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ చనిపోయాడు. యువకుడైన అభిషేక్ రెడ్డి నాలుగు నెలలు కోమాలో ఉండి చనిపోయాడంటే ఇది అనుమానాస్పద మృతి కాదా? వివేకాను హత్య చేసింది సొంత బంధువులే. వీళ్ళందరూ కూడా కుటుంబంలో చిచ్చు పెట్టుకొని ఒకరినొకరు ఆ రాజకీయ ఆధిపత్య పోరులో వివేకానంద రెడ్డిని బలి చేశారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసు. వాచ్‌మన్ రంగన్న మృతిపై పూర్తి స్థాయి పోస్టుమార్టం సీనియర్ డాక్టర్ల నేపథ్యంలో జరగాలి. దృశ్యం సినిమా మాదిరిగా ఈ కేసు ముగిసిపోకుండా వాస్తవాలు బయటకు రావాలి. నిజమైన దోషులకు శిక్ష పడాలని పోలీసులను, ఇంటెలిజెన్స్ వ్యవస్థను, ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

## పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత జగన్‌కు లేదు



జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేదని ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షుడు విశ్వక్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జైల్ ఖైదీకి ఎక్కువ రాజకీయ నాయకుడికి తక్కువ అర్హత ఉన్న జగన్‌రెడ్డి నిజాయతీ కలిగిన పవన్‌కల్యాణ్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. క్యారెక్టర్ లేని దువ్వాడ శ్రీనివాసరావు పవన్ కల్యాణ్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ సందర్భంగా పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ అర్జున్ భూపతి, బస్వా గోవిందరెడ్డి, తమ్మినేని శ్రీను, వడ్డాది శ్రీను, బొంతు విజయ్‌కుమార్, టి.పైడిరాజు, దాసరి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదు**

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం ధ్వజమెత్తారు. విలేకరులతో ఆయన గురువారం మాట్లాడారు. తమ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై జగన్‌రెడ్డి మాట్లాడిన తీరు సరికాదన్నారు. పవన్ కల్యాణ్‌కు ఏ విషయంలోనూ జగన్‌రెడ్డి సరిపోరన్నారు. అవినీతిలో కూరికుపోయిన జగన్‌రెడ్డికి పవన్ కల్యాణ్‌పై మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. ఇప్పటికైనా మాజీ సీఎం తన మాటలను వెనక్కి తీసుకోవాలని లేదంటే జనసైనికుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## బలిజిపేట 32 జీడి చెట్లు దగ్ధం



బలిజిపేట: మండలంలోని మిర్తివలస గ్రామంలో ప్రగడ ఆదినారాయణకు సంబంధించిన 89 సెంట్ల విస్తీర్ణంలోని 32 జీడి చెట్లు శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. ఏడేళ్ళ నుంచి ఈ పంట పండిస్తున్నానని, ఈ ప్రమాదంలో సుమారు రూ.30వేల పంటనష్టం, రూ.లక్షన్నర విలువైన జీడి మొక్కలు కాలిపోయాయని బాధితుడు విలపించాడు. విషయం తెలుసుకున్న వీఆర్వో ఆదిలక్ష్మి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆస్తి నష్టాన్ని అంచనా వేశారు. మంటలు ఎలా వ్యాపించాయో బాధితుడికి కూడా తెలియదన్నారు.

## జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదు



పార్వతీపురం (చైతన్యరథం): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఆయన తగినమూల్యం చెల్లించుకోక తప్పదని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వంపూరు గంగులయ్య అన్నారు. మన్యం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 2019లో రాష్ట్ర ప్రజలు జగన్‌కు సీఎంగా పట్టంకడితే ఐదేళ్ల పాటు అధికారాన్ని దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టారన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే పవన్‌పై అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇది పునరావృతం అయితే ఊరుకోనేది లేదని హెచ్చరించారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని చిత్రాడలో ఈనెల 14న జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. దీనికోసం పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తమ వంతుగా కృషి చేయాలన్నారు. అనంతరం జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్వతీపురం, కురుపాం, పాలకొండ, సాలూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఎ.మోహన్‌రావు, కె.మల్లేశ్వరరావు, ఎన్.నిబ్రహీం, రషివర్ధన్, సీనియర్ నాయకులు పి.రవికృష్ణ, ఆర్.కరుణాకర్, బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అడవి ఆడబిడ్డల గుండె ఘోష.. ఆ నాలుగు కిలోమీటర్లు..!



అనకాపల్లి (చైతన్యరథం): తరాలు మారినా వారి తలరాతలు మాత్రం మారడం లేదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ అనకాపల్లి జిల్లాలో గిరిజన ఆడబిడ్డలు ఆవేదనతో ప్రదర్శన చేశారు. తలపై అడ్డాకులు పెట్టుకుని డోలీ మోస్తూ నిరసన తెలిపారు. కొండలు గుట్టలు దాటుకుంటూ.. నాలుగో కిలోమీటర్లు నడిచారు. తమ ఆవేదన వినండి మహాప్రభో అంటూ విన్నవించారు. పాలకులు అధికారుల తీరుపై ఆవేదన చెందుతూ.. తమ కష్టాలు తీరేదెన్నడూ అంటూ అమాయకంగా ప్రశ్నిస్తున్నారు. అనకాపల్లి జిల్లా రావికమతం, వి.మాడుగుల మండలాల సరిహద్దులో సామలమ్మ కొండపై గిరిజనులు నివసిస్తున్నారు. జీలుగులోవ, పశువుల బంధ, సోంపురం బంధ, సామలమ్మ కొండ ఆదివాసి గిరిజనులు తరతరాలుగా జీవనం సాగిస్తున్నారు. వీరంతా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నారు. కనీస సౌకర్యాలు వీళ్లకు ఉండవు. విద్య వైద్యం మాట దేవుడు ఎరుగు.. తాగేందుకు కనీసం మంచినీరు సౌకర్యాలు కూడా లేవు. మహిళా గర్భం దాలిస్తే వాళ్ల భయం, బాధ వర్ణనాతీతం. ఎందుకంటే.. అత్యవసరమైనా.. అనారోగ్యమైనా.. డోలీ కట్టాల్సిందే. ఎందుకంటే ఆ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం ఉండదు. వాహనాలు వెళ్ళవు. అత్యవసరమైతే డోలీ కట్టి కిలోమీటర్ల మేర కొండలు గుట్టలు రాళ్లు దాటుకుంటూ వెళ్లాల్సిందే. బిడ్డ కడుపులో పడి కాన్పు వరకు ప్రాణాలు ఉంటాయో లేవో అన్న ఆందోళనతో ఉంటారు ఇక్కడి ఆడబిడ్డలు, గిరిజనులు. అధికారుల చుట్టూ తిరిగినా.. పాలకులను విన్నవించినా వారి కష్టాలు తీరడం లేదు. దీంతో ఇక చేసేది లేక ఆదివాసీ మహిళలు నిరసన బాట పట్టారు. మహిళా దినోత్సవం వేల వినూత్నంగా నిరసన తెలిపి తమ ఆవేదన చెప్పే ప్రయత్నం చేశారు. సామలమ్మ కొండ నుంచి.. తలపై అడ్డాకులు పెట్టుకుని డోలీ కట్టి నడిచారు. రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు దాటుకుంటూ నాలుగు కిలోమీటర్ల వరకు నిరసన ప్రదర్శన చేశారు. రావికమతం మండలం బంగారు బందరు రోడ్డు వరకు డోలీ యాత్ర చేశారు. విద్య, వైద్యం, తాగునీరు సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నామని గిరిజన ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక గర్భిణీలు డోలీ మోతలతో ప్రాణాలు ఉంటాయో లేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ గోడు విని అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేళ అయినా తమ కష్టాలు తీర్చాలని కోరారు కిల్లో సీతమ్మ, సేదరి చిలకమ్మ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉదయం వేళ చలి... మధ్యాహ్నం వేడి




చింతపల్లి (చైతన్యరథం): మన్యంలో భిన్నమైన వాతావరణం నెలకొంటోంది. ఉదయం వేళ చలి వణికిస్తోంది. మధ్యాహ్నం అయ్యే సరికి వాతావరణ వేడెక్కిపోతోంది. గురువారం మన్యంలోని కొన్ని మండలాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. గూడెంకొత్తవీధిలో 7.4 డిగ్రీలు, అరకులోయలో 8, హుకుంపేట, డుంబ్రిగుడలో 8.2, చింతపల్లి 8.5, జి.మాడుగుల 8.9, పాడేరు 9.2, పెదబయలు 9.6, ముంచంగిపుట్టు 9.9, కొయ్యూరు 13.7, అనంతగిరిలో 15.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**భగభగలాడుతున్న ఎండలు**

ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్నిప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి.. చాలా ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. దిగువ ట్రోపోఆవరణములో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో పడమర - వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయని పేర్కొంది.

## కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతి అడ్మిషన్లు.. ఆన్‌లైన్ దరఖాస్తులు




దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్) విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, రక్షణ రంగ సంస్థల్లో పనిచేస్తున్నవారి పిల్లలు, తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదు. అర్హత ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం, ఎస్టీ అభ్యర్థులకు 7.5 శాతం, ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం చొప్పున సీట్ల రిజర్వేషన్ ఉంటుంది. అన్ని కేంద్రీయ విద్యాలయాలకు ఇది వర్తిస్తుంది. ఒకటో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు మార్చి 31 నాటికి వయసు 6 నుంచి 8 ఏళ్ల మధ్య ఉండాలి. రెండో తరగతి ప్రవేశానికి 7-9 ఏళ్ల మధ్య, మూడు, నాలుగో తరగతులకు 8-10, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12, 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య నిర్దేశించిన మేరకు తప్పనిసరిగా వయోపరిమితి ఉండాలి. రిజర్వ్డ్ కేటగిరీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఒక్కో కేంద్రీయ విద్యాలయలో తరగతికి రెండు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు 40 చొప్పున సీట్లు ఉంటాయి. రెండు సెక్షన్లు ఉండటంతో ప్రతి కేంద్రీయ విద్యాలయలో ఒక్కో తరగతికి 80 మందికి ప్రవేశం అవకాశం ఉంటుంది. ఒకటో తరగతి ప్రవేశాలు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేస్తారు. రెండు నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు ఉండవు. ప్రయారిటీ కేటగిరీ సిస్టం ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా వస్తే మాత్రం లాటరీ సిస్టం ఎంపిక చేస్తారు. 9వ తరగతిలో ప్రవేశాలకు మాత్రం ప్రవేశ పరీక్ష ఉంటుంది. 11వ తరగతిలో ప్రవేశాలకు పదోతరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. పదో తరగతిలో మిగిలిన సీట్లు ఉంటేనే ప్రవేశాలు ఉంటాయి. ఇక 11వ తరగతి ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు పదో తరగతి ఫలితాలు వెల్లడైన తర్వాత పది రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే 20 రోజుల్లోపు ఎంపికైన వారి జాబితాను వెల్లడిస్తారు. ఒకటో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఇక రెండు ఆపై తరగతులకు మాత్రం ఆఫ్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. అంటే ఆయా కేంద్రీయ విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.

## మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో స్థానిక రహమత్ నగర్ మసీదులో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ సత్తి సత్యనారాయణ, ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందును చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రహమత్ నగర్లో త్వరలోనే షాదీఖానా నిర్మించుకోనున్నామని అందుకు కావలసిన చర్యలు త్వరలోనే చేపడతామన్నారు. 2014లో నగరంలోని మసీదులు అభివృద్ధి, షాదీఖానాల నిర్మాణాల కోసం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌తో పలు జీవోలు తీసుకురావడం జరిగిందని, తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ వాటిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ మన ప్రభుత్వం వచ్చినందున నిలిచిపోయిన అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆ అల్లాహ్ ఆశీసులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ఇమామ్‌లు, మోజాన్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని తమ కూటమి ప్రభుత్వం పెంచిందన్నారు. త్వరలోనే వక్ఫ్ బోర్డు కమిటీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## సెలైన్ ఇంజెక్షన్‌తో అసెంబ్లీకి మంత్రి నిమ్మల...
## సభ నుండి సస్పెండ్ చేస్తామని నారా లోకేష్ స్వీట్ వార్నింగ్



అమరావతి (చైతన్యరథం): ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, తన బాధ్యతలను నిర్లక్ష్యం చేయకుండా అసెంబ్లీకి హాజరయ్యారు. గత నాలుగు రోజులుగా నిమ్మల జ్వరం, డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారు. చేతికి డ్రిప్ లైన్‌తోనే అసెంబ్లీలో హాజరుకావడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఘటనపై సభలో ఆసక్తికర చర్చ జరిగింది. అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రామానాయుడు రెండు రోజుల విశ్రాంతి తీసుకోవాలని సూచించినప్పటికీ, ఆయన విధుల పట్ల ఉన్న చిత్తశుద్ధి కారణంగా అసెంబ్లీకి హాజరయ్యారని పేర్కొన్నారు. అలాగే, రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును కోరారు. మరో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా రామానాయుడు పని రాక్షసుడని అభివర్ణిస్తూ, ఆయన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు కూడా రామానాయుడు ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు.

**అసెంబ్లీ లాబీలో నారా లోకేష్ - రామానాయుడు మధ్య సంభాషణ**

అటు అసెంబ్లీ లాబీలో మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి నారా లోకేష్ ఎదురుపడ్డారు. రామానాయుడు ఆరోగ్యాన్ని గురించి లోకేష్ ఆరా తీశారు. “అన్నా, ఆరోగ్యం జాగ్రత్త,” అంటూ లోకేష్ సలహా ఇచ్చారు. విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మీరు ఇలాగే సభకు వస్తే, సభ నుండి సస్పెండ్ చేసి పంపాలా? అంటూ నవ్వుతూ అన్నారు. మీరు రెస్ట్ తీసుకోకపోతే, మీకు యాపిల్ వాచ్ కొనిచ్చి, మీ స్లీపింగ్ టైమ్ ట్రాక్ చేయాలా? అంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఇది కొత్త కాదు. గతంలో విజయవాడ వరదల సమయంలోనూ రామానాయుడు బుడమేరు గండి పూడ్చేందుకు పలు రాత్రులు అక్కడే గడిపారు. ప్రజలకు ఉపయోగపడే ఏదైనా పనిలో ఉంటే, అది పూర్తయ్యే వరకు అహర్నిశలు శ్రమిస్తారని సీఎం చంద్రబాబు కూడా పలుమార్లు ప్రశంసించారు. మొత్తానికి, అనారోగ్యంతో ఉన్నప్పటికీ, ప్రజా సేవ కోసం అసెంబ్లీకి హాజరైన నిమ్మల రామానాయుడు తన కర్తవ్య నిబద్ధతను మరోసారి రుజువు చేసుకున్నారు.

## పేదల ఆప్తుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



కొత్తపేట (చైతన్యరథం): పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆకుల రామకృష్ణతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ.22,375,33 పేదలను ఆదుకోవడంలో గానీ, అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ...



మండపేట (చైతన్యరథం): ఇటీవల హాస్పటల్స్‌లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 30 మందికి రూ.24,51,402 ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా సదరు చెక్కులను శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. మండపేటకు చెందిన తవ్వా శ్రీనివాస్‌కు రూ.82,235లు, ముసిని శ్రీనివాసరావుకు రూ.85,000లు, నడింపల్లి కోదండపాణి వర్మకు రూ.79,798లు, అలమండ గణేష్‌కు రూ.85,526లు, మండపేట మండలం, ఏడిద గ్రామానికి చెందిన శీలం వాత్సల్యతకు రూ.1,98,894లు, ఈలేటి సత్యనారాయణకు రూ.35,000లు, పలివెల యశ్వంత్‌కు రూ.40,311లు, మేక నాగరాజుకు రూ.3,13,715లు, ద్వారపూడి గ్రామానికి చెందిన ఆచంట శ్రీనివాసుకు రూ.50,000లు, తెల్లాకుల మంగతాయారుకు రూ.53,850లు, మెర్నిపాడు గ్రామానికి చెందిన పోలిన అనంతలక్ష్మికి రూ.30,656లు, అర్తమూరు గ్రామానికి చెందిన పుల్లకవి శ్రీనివాస్ సుధీర్ కుమార్‌కు రూ.66,900లు, మారేడుబాక గ్రామానికి చెందిన తెల్లాకుల లలితకు రూ.1,05,224లు, రాయవరం మండలం, చెల్లూరు గ్రామానికి చెందిన దార్ల సుశీలకు రూ.23,920లు, ముసిని శ్రీనివాసరావుకు రూ.85,000లు, గుత్తుల వెంకటరమణకు రూ.15,541లు, మాచవరం గ్రామానికి చెందిన మండ సత్యవతికి రూ.1,35,885లు, పసలపూడి గ్రామానికి చెందిన వాసంశెట్టి చంటికి రూ.98,970లు, కపిలేశ్వరపురం మండలం, అద్దంకివారిలంక గ్రామానికి చెందిన నాగిడి సత్యవతికి రూ.35,569లు, అంగర గ్రామానికి చెందిన అడపా లక్ష్మికి రూ.30,786లు, గుత్తుల కుమారికి రూ.23,920లు, బీరక సూర్యచంద్రరావుకు రూ.2,20,634లు, జొన్న యోగేష్ మని వీరేంద్రకు రూ.56,843లు, కాలేరు గ్రామానికి చెందిన యరమాటి రమాదేవికి రూ.1,11,212లు, నేలటూరు గ్రామానికి చెందిన దెందులూరి వీరవెంకట సత్యనారాయణకు రూ.37,292లు, ముసిని శ్రీనివాసరావుకు రూ.85,000లు, పడమరఖండ్రిక గ్రామానికి చెందిన శాగ వెంకట సూర్యలక్ష్మికి రూ.25,730లు, కోరుమిల్లి గ్రామానికి చెందిన చీకట్ల శ్రీనివాసుకు రూ.25,895లు, సుంకర ధర్మరాజుకు రూ.73,501లు, కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన చిట్టూరి శ్రీనివాస్‌కు రూ.55,524లు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ఇద్దరు అన్నదమ్ముల మృతి



చాట్రాయి (చైతన్యరథం): మండలంలోని తుమ్మగూడెంలో చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు మొలుగుమాటి చంద్రశేఖర్(30), విజయకుమార్(27) నీటిలో మునిగి మృతి చెందారు. వ్యవసాయ పనులకు వెళ్లివచ్చిన అన్నదములు మధ్యాహ్నం నుంచి జయపురం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతుండగా విజయకుమార్ నీటిలో మునిగి పోతుండడంతో తమ్ముడిని రక్షిం చడానికి చంద్రశేఖర్ నీటిలో దూకాడు. ఇద్దరు మునిగిపోతుండటంతో అక్కడే చేపలు పడుతున్న కొంతమంది రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మృతిదేహాలను వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అన్నదమ్ములు మృతి చెందటంతో తుమ్మగూడెం శివారు బిల్డింగ్‌గూడెంలో విషాదం నెలకుంది. అన్నదమ్ముల మృతదేహాలపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. మృతులు చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, విజయకుమార్‌కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మారె మ్మ, స్థానిక నాయకులు మందలపు రాజారావు, మాదల నరసింహారావు మృతుల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

పామాయిల్ తోటలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పనులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ విద్యు దాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తడికలపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కళ్ళచెరువు పంచాయతీ పాతగండి గూడెం గ్రామానికి చెందిన గండిబోయిన రాజు (29) విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గత గురువారం ఉదయం ఉన్న తాధికారులకు తెలియచేసి విద్యుత్ సరఫరా నిలిపి పనులు చేస్తున్నాడు. అదే సమయంలో ఆకస్మికంగా విద్యుత్ సరఫరా కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. తడికలపూడి పోలీ సులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘ టనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతదేహం



కైకలూరు (చైతన్యరథం): కైకలూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హృదయ విచారకర సంఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రి మరుగుదొడ్డిలో ఆడ శిశువు మృతదేహం కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం కడుపునొప్పి అని ఆసుపత్రికి వచ్చిన ఒక గుర్తు తెలియని మహిళ ఆసుపత్రిలోని మరుగుదొడ్డిలో ప్రసవించి గుట్టుచప్పుడు కాకుండా ఆసుపత్రి నుంచి పరారైంది. మరుగుదొడ్డిలో శిశువును గుర్తించిన రోగులు ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించగా.. గుర్తించిన వైద్యులు శిశువు మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం విషయాన్ని కైకలూరు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. అయితే ఆడ శిశువుకు జన్మనిచ్చిన మహిళ ఎక్కడి నుంచి వచ్చారన్న విషయాలు మాత్రం తెలియ రాలేదు. ఆసుపత్రి ప్రాంగణంలోని సీసీ కెమెరాలు కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో ఆచూకీ గుర్తించడం కఠినతరంగా మారింది. అయితే ఆసుపత్రి వైద్యులు మాత్రం ఈ విషయంలో భిన్న స్వరాలను వినిపిస్తున్నారు. అసలు ఆసుపత్రికి ఎటువంటి మహిళ రాలేదని, ఈ ఆడ శిశువు మృతదేహం ఆసుపత్రి ప్రాంగణంలోని జనరేటర్ వద్ద సిబ్బంది గుర్తించారని చెబుతున్నారు. అయితే ఆస్పత్రి ప్రాంగణం వద్ద అధిక రక్తస్రావం అయినట్టు రక్తపు మరకలు దర్శనమిస్తున్నాయి. ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళ శిశువుకు జన్మనిచ్చి కనిపించకుండా పోవడంతో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఎంతుందో తేటతెల్లమవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇళ్లపట్టాల పంపిణీలో వైసీపీ రూ.7,800 కోట్ల దోపిడీ



అమరావతి (చైతన్యరథం): “పేదలందరికీ ఇళ్లు, సెంటు పట్టాల పంపిణీతో నివాసయోగ్యానికి వీలుకాని భూముల్ని, కొండలు..గుట్టలు... వాగులు.. కుంటల పక్కన 33లక్షల ఇళ్లపట్టాల పంపిణీ ముసుగులో వైసీపీ ప్రభుత్వం రూ.7,800కోట్లకు పైగా అవినీతికి పాల్పడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సొంతింటి కలసాకారం చేసే సదుద్దేశానికి విరుద్ధంగా జగన్ సర్కార్ వ్యవహరించిందని, కేంద్రప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ నిధులకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా మొక్కుబడిగా ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజల్ని వంచించిందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం.. సెంటు పట్టాల పంపిణీ అంశంపై శుక్రవారం ఆయన సభలో మాట్లాడారు. చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రిపై సొంతపార్టీ వారే కోర్టుకు వెళ్లారు... పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది.. పనికిరాని భూముల్ని పేదలకు ఇళ్ల పట్టాలుగా ఇవ్వడమేగాక, భూమిచదును పేరుతో వేలకోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదేనని పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లనిర్మాణంపై దృష్టిసారించిందన్నారు. ఆ క్రమంలో రూ.643కోట్లు ఖర్చుచేసి, దాదాపు లక్షా14వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వ హయాంలో 95శాతం వరకు పూర్తైన టిడ్కోఇళ్ల నిర్మాణాన్ని కూడా వైసీపీప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. మిగిలిన 5 శాతం పనులు కూడా చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 3.12లక్షల పేద కుటుంబాలను రోడ్లపాలు చేసిందన్నారు. పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందనేది కాదనలేని వాస్తవమని పుల్లారావు స్పష్టం చేశారు. వైసీపీప్రభుత్వంలో చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రిపై సొంతపార్టీవారే కోర్టును ఆశ్రయించారని, ఇళ్ల కేటాయింపు సహా, అన్నిరకాలుగా అన్నిమార్గాల్లో అవినీతికి పాల్పడిన చరిత్ర సదరు మంత్రిదని పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగనంత అవినీతి గత ప్రభుత్వంలో తన నియోజకవర్గంలోనే జరగడం బాధాకరమని ప్రత్తిపాటి తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన యార్లగడ్డ వెంకట్రావ్



అమరావతి (చైతన్యరథం): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో ప్రస్తావించారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం తరపున జర్నలిస్టులు 17 యేళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారని చెప్పారు. నున్న మామిడి మార్కెట్ ఎదురుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం ఉమ్మడి ఏపీలో వైసీపీ 480/2008 ద్వారా సుమారు మూడున్నర ఎకరాలు సొసైటీకి కేటాయించారని అనంతరం బైపాస్ రోడ్ రావడంతో ఎకరం 30 సెంట్లు పోయిందని 2ఎకరాల 15 సెంట్లు మాత్రం భూమి ఇప్పుడు ఉందన్నారు. 2019కు ముందు టిడ్కో ఇళ్లు కట్టివ్వాలని ఆనాటి సీఎం చంద్రబాబు ఆదేశాలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. కేటాయించిన స్థలాన్ని ప్లాట్లుగా ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి ఆరోజు ఆ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. ఆతర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో.. జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని అంతేకాక అనేక మంది పాత్రికేయులపై కక్ష సాధింపుతో కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిందని అన్నారు. ఇప్పుడు కూడా ఈ స్థలంలో ఇళ్ళ నిర్మాణం ప్రధాన ప్రత్యామ్నాయంగా కనిపిస్తుందని ఈ సొసైటీలో 150 మంది వరకు ఉండగా 14 మంది చనిపోయారని.. వారి కుటుంబాలకు కూడా న్యాయం చేయాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ నేతృత్వంలో ఇళ్లు నిర్మాణం చేస్తే బాగుంటుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జర్నలిస్టు సొసైటీకి కేటాయించిన స్థలం కొంతవరకు ఆక్రమణలకు కూడా గురైనట్లు తన దృష్టికి వచ్చిన వెంటనే స్థానిక తహశీల్దార్ కు వివరించి వాటిని తొలగించాలని చెప్పామన్నారు. జిల్లా కలెక్టర్ కు కూడా ఈ విషయాలను ఇప్పటికే తెలియచేసి, సర్వే చేయించాలని కోరామన్నారు. 17 యేళ్లుగా ఈ సొసైటీ కింద జర్నలిస్టులు ఈ స్థలం కోసం పోరాటం చేస్తూనే ఉన్నారని వారికి ఈ స్థలం కేటాయించి, ఇళ్ల నిర్మాణాలు చేయించాలని కోరారు. ఇందులో అన్ని పత్రికలు, ఛానల్స్‌లో పని చేసేవారు, చేసి రిటైర్ అయిన వారు సభ్యులుగా ఉన్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల రెక్కాడితేగానీ డొక్కాడని వారు చాలా మంది ఉన్నారని వారికి పే రోల్స్ కూడా ఉండని పరిస్థితి అని పేదలకు స్థలాలు ఇచ్చిన విధంగా జర్నలిస్టుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని.. పట్టణాల్లో మూడు సెంట్లు, గ్రామాల్లో నాలుగు సెంట్లు స్థలం ఇవ్వాలని కోరారు.

# మహిళలు ఆరోగ్యం మీద శ్రద్ధ చూపాలి : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపటం లేదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం కూడా ఆనందంగా ఉంటుందనే భావనతో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్డీయే కూటమి మహిళా నేతలకు, కార్యకర్తలకు అభిమానులకు ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. తొలి రోజు మెగా వైద్య శిబిరంను ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రారంభించారు. శుక్ర, శనివారం నాడు జరిగే మెగా వైద్య శిబిరాన్ని ఎన్డీయే కూటమి మహిళా నేతలు సద్వినియోగం చేసుకోవాలని మాధవి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ... టీడీపీ, జనసేన, బీజేపీ నేతల కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితముగా వైద్యాన్ని అందించటానికి కృషి చేస్తాను. మా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి మహిళా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న కార్యకర్తలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ముందుకు వెళ్తున్నామని, ఈరోజు వారందరికీ రక్తపరీక్షలు చేసి, శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో రిపోర్టులు అందేజేసి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు కూడా అందిజేస్తామని అన్నారు. మెగా వైద్య శిబిరం అంటే నామ మాత్రముగా పరీక్షలు చేసి మందులు ఇచ్చి పంపటం కాకుండా అందరికీ రక్త పరీక్షలు చేసి, వారికి ఏమైనా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉంటే వెంటనే గుర్తించి నిష్ణాతులయిన వైద్యుల సహాయం అందించి, ఉచితంగా మందులు అందిజేస్తామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానం పద్మ శ్రీ, అడక పద్మావతి, శ్రీ వల్లి, దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, కార్పొరేటర్లు మానం పద్మ శ్రీ, అడక పద్మావతి, శ్రీవల్లి, పేరం అనిత, రమాదేవి, వాణీ వెంకట్, మంత్రి సుగుణ, జనసేన విజయలక్ష్మి, మర్రిపాటి శ్రీనివాస్, ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువకులు ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలి

**●గోల్డ్ వర్క్ షాప్ ప్రారంభించిన ఎంపి కేశినేని**



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటికో పారిశ్రామికవేత్త వుండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. నగరంలోని యువకులందరూ ఒక ఎంటర్‌ప్రెన్యూర్ ఎదగాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలోని శివాలయం స్ట్రీట్ జెండా సందులో ఎస్.ఆర్.పి గోల్డ్ వర్క్స్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌కు షాప్ యాజమాని సాయిరాజ్ పాటిల్‌తో పాటు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్ధార్థ కూడా పాల్గొన్నారు. గోల్డ్ వర్క్ షాపులో ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్‌కి బంగారు నగల తయారీకి అత్యాధునిక యంత్రాలు, నగల రిపేర్లకు వాడే లేజర్ షోల్డరింగ్ గురించి, బంగారం నాణ్యత పరీక్షించే లెటెస్ట్ హాల్ మార్క్ మిషన్ గురించి ఎస్.ఆర్.పి గోల్డ్ వర్క్స్ ఎమ్.డి సాయి రాజ్ పాటిల్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎమ్.ఎస్.ఎమ్.ఈ రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు. విజయవాడలో స్మాల్ స్కెల్ ఇండస్ట్రీలను ప్రోత్సహించటానికి ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి ప్రతి డివిజన్‌లో అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి పరిశ్రమలో మారుతున్న కాలానికి అనుగుణంగా లెటెస్ట్ టెక్నాలజీని వాడుకుంటే వ్యాపారంలో అభివృద్ధి సాధించవచ్చునన్నారు. విజయవాడకి ఇటువంటి పరిశ్రమలు ఎన్నో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పిల్లా సుదర్శనం, డివిజన్ ప్రధాన కార్యదర్శి అమర మురళీ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, క్లస్టర్ ఇన్చర్జ్ పల్లెట్ల గంగాధర్, తెలుగు విద్యార్థి యువత నాయకుడు దాడి మురళీ, 51వడివిజన్ అధ్యక్షుడు కుంచం దుర్గారావు, టీడీపీ నాయకులు పీతా బుజ్జి,పట్నాల హరిబాబు, మహిళ నాయకురాలు మెండు జ్యోతి, అట్లూరి లక్ష్మీ లతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పరీక్ష పేపర్ లీక్... సోషల్ మీడియాలో ప్రత్యక్షం




గుంటూరు (చైతన్యరథం): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఎడ్ ప్రశ్నపత్రం లీక్ అయింది. ఈ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు ఈ ప్రశ్న పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది. గుంటూరు జిల్లాలోని ఓ కళాశాల యాజమాన్యమే ఈ ప్రశ్న పత్రం లీక్ చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ పరీక్షను నిర్వహించారు. అయితే అరగంట ముందే ఈ పరీక్ష పత్రం లీక్ అవడం గమనార్హం. మరోవైపు మార్చి 6వ తేదీ నుంచి బీఎడ్ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైనాయి. తొలిరోజే.. ఈ ప్రశ్న పత్రం లీక్ అయిందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇంకోవైపు ఈ పరీక్షల నిర్వహణపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉన్నతాధికారులను వివరణ కోరగా.. ఈ అంశంపై తమకు ఫిర్యాదు అందలేదని స్పష్టం చేశారు.

# బీసీ గురుకుల పాఠశాలకు శివశక్తి ఫౌండేషన్ టీవీ బహుకరణ



వినుకొండ (చైతన్యరథం): చెప్పిన మాట మేరకు స్థానిక బీసీ గురుకుల పాఠశాలల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనకు కేంద్రాలుగా ఉన్న గురుకులాలకు తమవంతు సహాయసహకారాలు అందిస్తామమన్న హామీ మేరకు వినుకొండ నరసరావుపేట రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల వసతిగృహానికి శుక్రవారం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 అంగుళాల టీవీని బహూకరించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తరపున శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ జీవీ రమణారావు, మేనేజర్ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సంబంధిత టీవీని వసతిగృహ సిబ్బంది, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆయబ్ ఖాన్, లాయర్ శ్రీను నాయక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### కామధేను బీడింగ్ ప్రాజెక్టును శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయండి..!
### వెంగమాంబ దేవస్థానాల అభివృద్ధికి నిధులివ్వండి
### అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



ఉదయగిరి, (చైతన్యరథం): రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమా వేశాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖలు సమన్వయంతో శాశ్వత అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. వీరి సమన్వయ లోపంతో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, ఆ ప్రాంతాలలో డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్డు మీద చేరడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. సీసీ రోడ్డు వేసే ప్రాంతాలలో ముందుగానే డ్రైనేజీ నిర్మాణం జరిపి తర్వాత సీసీ రోడ్లు నిర్మిస్తే రోడ్లకి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. నెల్లూరు జిల్లాలో వెనకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలంలోని చింతల దేవి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 2500ఎకరాల విస్తీర్ణంలో కామధేను బీడింగ్ ప్రాజెక్టును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహకారంతో ఏర్పాటయిందన్నారు. ఇక్కడ మేలు రకం ఒంగోలు జాతి గిత్తలు, ఆవులు, గేదెలు, గొర్రెలు పెంపకాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఈ కామధేను ప్రాజెక్ట్ రెండవదని దీనిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కామధేను బీడింగ్ ప్రాజెక్టు సెంటర్‌ను వెటర్నరీ శిక్షణా కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని సభాపతి ద్వారా మంత్రివర్యులకు తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఘటిక సిద్దేశ్వరం శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి దేవాలయాలు ఉన్నాయని ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని, వెంగమాంబ పేరంటాలను దర్శించుకుంటారని భక్తుల సౌకర్యార్థం, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సభ ద్వారా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. వెనుకబడిన మెట్ట ప్రాంతం అభివృద్ధి గురించి గతంలో ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీలో గళం విప్పుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను సీనియర్ సిటిజెన్లు మెట్ట ప్రాంత వాసులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## మంత్రి ఆనంతో ఎమ్మెల్యే సునీల్ భేటీ
## దేవాలయ కమిటీల నియామకంపై చర్చ



గూడూరు, (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలకు ఉన్న కమిటీలను త్వరగా రద్దు చేయాలని, దేవాలయంలకు దూప ద్వీప నైవేద్యం కింద రావలసిన నిధులను, చిల్లకూరు మండలం, వేళ్ళపాలెం గ్రామం నందున్న మట భీమేశ్వర స్వామి దేవాలయం కు నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు.

## టీడీపీలోకి వైసీపీ సర్పంచ్ సహా భారీగా చేరికలు
### స్వాగతించిన డాక్టర్లు గొట్టిపాటి, కడియాల

దర్శి, (చైతన్యరథం): దర్శి మండలం, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ కర్ణ సుబ్బులు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నివాసంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమే అనేకమంది ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 9 నెలల పాలనలో అనేక అద్భుతాలు సృష్టించారన్నారు. ప్రజల స్వేచ్ఛగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఆంధ్ర రాష్ట్రానికి అందరూ జేజేలు పలుకుతున్నారన్నారు. దర్శి నియోజకవర్గంలో కూడా ఈ తొమ్మిది నెలల మన పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసుకోగలుగుతున్నామన్నారు. టీటీడీ కల్యాణ పండపం నిర్మాణం, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, తాళ్లూరు మండలం లో మొగలిగుండం రిజర్వాయర్, దొనకొండ పారిశ్రామికవాడ అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన అనేక రోడ్లను మరమ్మత్తులు గ్రామాలలో రోడ్ల నిర్మాణం, విద్యా, వైద్యం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.

### టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

గ్రామ సర్పంచి కర్ణ సుబ్బులు, అనుచరులు కరుణ వెంకటేశ్వర్లు, కర్ణ దుర్గాప్రసాద్, బుడంగుంట్ల ఆంజనేయులు, బుడంగుంట్ల నారాయణ, కర్ణ మల్లిక, నాగినేని శారద, నాగినేని సత్యనారాయణ, చింతకాల రామయ్య, బుడంగుంట్ల మాలకొండయ్య తదితరులు మొత్తం 15 కుటుంబాలున్నాయి. ఈ కార్యక్రమంలో దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, మునగా శ్రీను, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజమహేంద్రవరపు పిచ్చయ్య, గ్రామంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రైతు సేవా కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు

### తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి పిలుపు



వెంకటాచలం, (చైతన్యరథం): మండలం తిక్కవరప్పాడు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ధాన్యం కొనుగోలు పై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణమనాయుడు ధాన్యం కొనుగోలు, కనీస మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి రైతులు మోసపోకుండా టీడీపీ కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో నగదు జమ జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతులకు అండగా ఎల్లప్పుడూ ముందుంటారని, రైతు సమస్యలపై తక్షణమే స్పందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఎంపీడీఓ కల్పన, మండల వ్యవసాయ శాఖ అధికారి హరి కరుణాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుప్రియ, తిక్కవరప్పాడు టీడీపీ నేతలు వెంకటేశ్వర్లు నాయుడు, మురళీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అవినీతిని అంటగడితే అంతు చూస్తాం

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంటే మేమంతా..!
### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల స్పష్టీకరణ

వింజమూరు, (చైతన్యరథం): ప్రజాసేవకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అవినీతి మరక అంటించాలని చూస్తే ఉద్యమానికి ఊపిరి పోస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు, గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ హెచ్చరించారు. శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నేతల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అగ్ర దేశమైన అమెరికాలో స్థిరపడి భరతమాత బిడ్డగా జన్మభూమి రుణం తీర్చుకునేందుకు మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కాలలు మోపారన్నారు. మండల కేంద్రమైన వింజమూరులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారన్నారు. అన్నా క్యాంటీన్ ద్వారా నిరుపేదల ఆకలి తీర్చి, కుటుంబ పోషణ కోసం తోపుడు బండ్లను పంపిణీ చేసి అన్నదాతలను ఆదుకునేందుకు వ్యవసాయ పనిముట్లను ఉచితంగా పంపిణీ చేసి, ఆడపడుచుల ఆర్థిక ఎదుగుదలకు కుట్టు మిషన్ మరియు బ్యూటిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా శిక్షణ ఇచ్చి ప్రజా సేవకుడుగా పేరుపొందిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కొన్ని చానల్స్ పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ వారు పనిగట్టుకొని వారి లాభార్జనే ధ్యేయంగా ఎదుటివారిపై బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఇకపై అటువంటి వారిని సహించేది లేదని తెలిపారు. ప్రతి సామాన్య మానవుడు కూడా నేరుగా కలుసుకునే అవకాశం కల్పించిన నేత కాకర్ల సురేష్ అని తెలిపారు. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యేకు తామంతా ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో ఎలాంటి సమస్యను తీసుకొని వచ్చిన ఇట్టే పరిష్కరిస్తున్నారని ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం అదృష్టం అని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్యాయాలను బహిర్గతం చేయలేని వారు ఇప్పుడు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పదవులు పంపకాలు, కాంట్రాక్టర్ల వాటాలు వీరి చేతుల మీద గానే పంచాలి అన్నట్లు ప్రచారం చేయడం, ఛానల్ ప్రచారానికి పరాకాష్ట అన్నారు. వీరు వెనక ఎవరు ఉన్నది, అందరికీ తెలుసన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే నేర్పిన సహనంతో ఉన్నామని ఇకపై సహించబోమని తెలిపారు. ఇకపై తప్పుడు కథనాలను ప్రచారం చేస్తే ఉద్యమకారుల ఆగ్రహానికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మంద సుజాత మాదిగ ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిలు సీనియర్ నాయకులు, బెజవాడ బాల గురవయ్య మాదిగ,గొల్లపల్లి మోహన్ రావు మాదిగ,గంగపట్ల సింహాద్రి మాదిగ,గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, నందిపోగు వెంగళరావు మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, కొడవటికంటి కిరణ్ రాజశేఖర్ మాదిగ, బొర్రా వెంగళరావు మాదిగ, గంగపట్ల మురళి మాదిగ, బర్రె అర్జున్ మాదిగ,తాతిపూడి మోషే మాదిగ, ఎన్ మరియదాస్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ,గొల్లపల్లి చిన పెంచలయ్య మాదిగ, కొసినపోగు రవి మాదిగ, పిడతల అనిల్ మాదిగ, కాశిపోగు విజయ్ మాదిగ, పి.కిరణ్ మాదిగలు తదితరులు పోల్గొన్నారు

# పేదల కలల్ని చిదిమేసిన కసాయి

**మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే పరిటాల**

**విజిలెన్స్ విచారణతో అంతుతేల్చండి, గృహ నిర్మాణశాఖ మంత్రికి సునీత ఫిర్యాదు**



రాప్తాడు, (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ పేదల ఇళ్ల నిర్మాణంలో చేసిన అవినీతిపై విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో ప్రస్తావించారు. శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో జరిగిన అవినీతి గురించి మాట్లాడారు. నేను తోపును అని చెప్పుకొనే రాప్తాడు మాజీ ఎమ్మెల్యే రాక్రీట్ సంస్థ పేరుతో చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. రాక్రీట్ సంస్థ ద్వారా 50వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇసుక, సిమెంట్, ఐరన్ ఇతర వాటిల్లో వందల కోట్లు దోపిడీ చేశారన్నారు. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా వైయస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయన్నారు. వేల సంఖ్యలో ఇళ్లు నిర్మించామని గొప్పలు చెబుతున్న ఈ తోపు సంస్థ నిర్మించింది వందల సంఖ్యలో మాత్రమేనన్నారు. రాక్రీట్ సంస్థ అవినీతిని గమనించి వారు నిర్మిస్తున్న 13వేల ఇళ్లను గత ప్రభుత్వంలోనే రద్దు చేశారన్నారు. ఒక్కో ఇల్లు పునాది స్థాయి వరకు నిర్మించాక.. మొదటి విడతగా రూ.60 వేలు చెల్లించాలనే విషయాన్ని పక్కనపెట్టి ఆయా జిల్లాల్లో రాక్రీట్ సంస్థకు మాత్రం ఇళ్లు పూర్తయినట్టు అధికారులు కాగితాల్లో చూపించి కోట్లలో బిల్లులు చెల్లించారన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేయడంతో పాటు ఒకే పేరుతో పదుల సంఖ్యలో ఇళ్లు తీసుకున్నారన్నారు. దీనిపై తాము ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేశామన్నారు. విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. విజిలెన్స్ విచారణ వేగంగా జరిపి కోట్లలో అవినీతికి పాల్పడిన రాక్రీట్ సంస్థ నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని కోరారు. గతంలో ప్రకాష్ రెడ్డి అక్రమాల మీద హౌసింగ్ అధికారులు ఒక నివేదిక సిద్ధం చేయగా అది బయటకు రాకుండా అధికారం అండతో తొక్కి పెట్టారన్నారు. ఆ నివేదికను కూడా తీసుకుంటే రాక్రీట్ అక్రమాలు పూర్తి స్థాయిలో బయటకొస్తాయన్నారు. ప్రకాష్ రెడ్డి అక్రమాలు ఇక్కడితో ఆగడం లేదని.. ఇళ్ళ నిర్మించడానికి వేరే రాష్ట్రం నుంచి వచ్చిన సబ్ కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా బెదిరించి వారి కార్మికులను బంధించిన గొప్ప చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. లబ్ధిదారుల జాబితా తీసుకుని, వారికి ఇళ్ళు దక్కాయా లేదా అన్నది కూడా పరిశీలించాలని సభ ద్వారా కోరారు. ఈ అవినీతి అక్రమాల వల్ల ఆరు సంవత్సరాలుగా సొంతింటి కలను నెరవేర్చుకోలేని పేదలకు న్యాయం చేయాలని గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యల తిష్ట

**మెగాడీఎస్సీ అభ్యర్థులకు ప్రత్యేకంగా ఉచిత శిక్షణ కల్పిస్తున్నారా అసెంబ్లీలో ఎమ్మెల్యే సింధూరరెడ్డి**



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు చాలా చోట్ల మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ బీసీ వసతి గృహాల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో హాస్టళ్ళు ఉన్నాయని. ఇందులో అయిదు హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు లేవని అన్నారు. అందులో ఏడు హాస్టల్స్‌కు ప్రహరీ గోడలు లేవని 12 హాస్టళ్లలో విద్యార్థులకు ఆర్వో ప్లాంట్స్ లేవని మరికొన్ని దేశ హాస్టల్స్లో మరుగుదొడ్డి సమస్య విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని వీటికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రి సవితను కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బుక్కపట్నం మండల కేంద్రంలో గత వైసీపీ హయాంలో నాడు నేడు ద్వారా కోటి 70 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల వసతి నూతన భవన నిర్మాణం చేపట్టారని కేవలం 70 లక్షలు మాత్రమే నిధులు విడుదల చేయడంతో మిగతా పనులు పూర్తి కాక బాలికల వసతి గృహం అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. కనీసం ఆ బాలికల వసతి గృహం పూర్తి చేయాలంటే ప్రస్తుతం రూ.3కోట్లు అవసరం అవుతాయన్నారు. అదనంగా ఈ 3 కోట్లు నిధులు కేటాయించి ఆ భవనాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కోరారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చిందని అందులో భాగంగా బీసీ శాఖ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కేంద్రంలో బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పించే ఏర్పాటు ప్రభుత్వం ద్వారా ఏమైనా చేశారా ?ఎంత మందికి ఈ అవకాశం కల్పించారో తెలపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రిని కోరారు. బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .

# గోరుకల్లు ప్రాజెక్టుకు నిధులివ్వండి

***అసెంబ్లీలో కోరిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి***

నంద్యాల, (చైతన్యరథం): గోరుకల్లు రిజర్వాయిర్ కూడా అలగనూరు రిజర్వాయిర్ పరిస్థితి తలెత్తకుండా ఉండాలని మిగిలిపోయిన 9 శాతం పనులకు కావలసిన నిధులను తక్షణమే మంజూరు చేసి రిజర్వాయిర్ రక్షణ కోసం పనులను వెంటనే ప్రారంభించి రాయలసీమ రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కోరారు. శుక్రవారం శాసనసభ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా, కడప జిల్లాకు దాదాపు 1,90,00 ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలనే ముఖ్యఉదేశ్యంతో 1993లో అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు గోరుకల్లు రిజర్వాయిర్‌కు భూమిపూజ చేశారని గుర్తు చేశారు. 12.44 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 2005లో పనులు మొదలు పెట్టటానికి జీవో జారీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 471 కోట్లతో 73% పనులు పూర్తయ్యాయన్నారు. విభజన తర్వాత ప్రాధాన్యత గల ప్రాజెక్టుగా దీనిని గుర్తించియ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014–2019 మధ్యకాలంలో దాదాపుగా 120 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. దీని వల్ల మొదటి సారిగా రిజర్వాయర్‌లో నీటిని నింపుకునే అవకాశం లభించిందన్నారు. అప్పటి నుంచి రైతులకు ఖరీఫ్, రబీ రెండు పంటలకు నిరందిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో 9% పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తాయన్నారు. గోరుకల్లు ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన నిపుణులు ఎక్కడ లీకేజీలు ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారన్నారు. లీకేజీలు ఉండటం వల్ల గ్రామంలో దాదాపు 150 ఎకరాలలో రైతులు వేసుకున్న పంట పొలాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల రైతులు నష్ట పోతారని కూడా హెచ్చరించారన్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న వారి ఇళ్లలోకి నీళ్లు రావటం, రోడ్లంతా నీరు పరటం వల్ల గ్రామంలో ప్రజలు తరచు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.



**ఐటీ మంత్రి నారా లోకేష్**

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

రాప్తాడు, (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీత, సహచర మహిళా శాసనసభ్యులతో కలసి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తోటి మహిళా శాసనసభ్యులు, మంత్రులతో కలిసి ఆమె లోకేష్‌ను కలిసారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ మహిళా ఎమ్మెల్యేలతో లోకేష్ ఫోటోలు దిగారు. మహిళా ప్రజాప్రతినిధులకు ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మహిళలు పడ్డ కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. వారికిచ్చిన హామీలను కూడా త్వరలోనే నెరవేరుస్తామని లోకేష్ అన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలకు.. ఈ ప్రభుత్వంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా భద్రతకు, మహిళాభ్యున్నతికి ఇస్తున్న ప్రాధాన్యత పట్ల ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు మహిళా పక్షపాతిగా ఉంటున్నారన్నారు.

# అన్ని రంగాల్లో రాణిస్తున్న అతివలు

**జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజ వెల్లడి**

అనంతపురము, (చైతన్యరథం): స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ "వినాస్త్రీయ జననం నాస్తి, వినాస్త్రీయ గమనం నాస్తి, వినాస్త్రీయ సృష్టి నాస్తి" స్త్రీ లేనిదే జననం లేదు, గమనం లేదు, మొత్తానికి సృష్టే లేదు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, లింగ వివక్ష లేని సమాజానికి దేశం ఎదిగినపుడు అసలైన అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, కార్యాలయ పరిపాలనాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



**14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి డాక్టర్ డోలా**

ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం, (చైతన్యరథం): ఈ నెల 14న ఒంగోలులోని ప్రకాశం భవనం ప్రాంగణంలో జరగనున్న డా.బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆహ్వాన పత్రికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని దళిత ఉద్యోగుల సంఘం నాయకులు ఆహ్వానించారు.



## ఖలిస్థానీ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- భారత విదేశాంగ శాఖ డిమాండ్**



కేంద్ర మంత్రి జైశంకర్ బ్రిటన్ పర్యటనలో చోటుచేసుకున్న భద్రతా లోపంపై భారత విదేశాంగశాఖ మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన ఖలిస్థానీ ఉగ్రవాద శక్తుల బెదిరింపులపై 'బ్రిటన్ ఉదాసీనతను ప్రతిబింబిస్తోందని, వారి చర్యలకు వారికి లైసెన్సు ఇచ్చినట్లుగానే కనిపిస్తోందని పేర్కొంది. ఈ విషయంలో తమ ఆందోళనను యూకే అధికారులకు తెలియజేశామని తెలిపింది. బ్రిటన్ ప్రకటనపై స్పందిస్తూ.. దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తద్వారా బ్రిటన్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని తెలిపింది.

"ఈ ఘటన వెనక సందర్భాన్ని అర్థం చేసుకోవాలి. బ్రిటన్లో మా దౌత్య కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఉద్దేశంతో చేసిన బెదిరింపులుగా చూడాలి. బెదిరింపు ధోరణికి పాల్పడే అటువంటి శక్తులపై ఉదాసీనతగా వ్యవహరించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో అన్నారు.

**బంగ్లా పరిణామాలపై ఆందోళన..**

బంగ్లాదేశ్లో శాంతిభద్రతలు క్షీణించడం, తీవ్ర నేరాలకు పాల్పడిన వారిని విడుదల చేయడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సుస్థిర, ప్రశాంత, సమ్మిళిత, ప్రగతిశీల బంగ్లాదేశు క మద్దతిస్తామని పేర్కొంది. "తీవ్ర నేరాల్లో శిక్షను అనుభవిస్తున్న వారిని విడుదల చేయడం, బంగ్లాదేశ్లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. హిందువులు సహా ఇతర మైనారిటీలు, వారి ఆస్తులు, ప్రార్థనా మందిరాలకు రక్షణ కల్పించడం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ బాధ్యత" అని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## భవనంపై నుంచి దూకి..
## ఆత్మహత్య చేసుకున్న విదేశాంగశాఖ అధికారి

విదేశాంగశాఖకు చెందిన అధికారి జితేంద్ర రావత్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. భవనంపై నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నారు. శుక్రవారం ఢిల్లీలోని చాణక్యపురి ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై ఆ శాఖ స్పందించింది.

విదేశాంగశాఖకు చెందిన రెసిడెన్షియల్ సొసైటీలో అధికారులు నివాసం ఉంటున్న భవనం టెర్రస్ పైనుంచి దూకి రావత్ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన తన తల్లితో పాటు ఆ ఇంట్లో ఉంటున్నారు. రావత్ భార్య, ఇద్దరు పిల్లలు ఉత్తరాఖండ్ రాజధాని దేహ్రాదూన్లో నివసిస్తున్నారు. కొంతకాలంగా డిప్రెషన్తో బాధపడుతూ ఆయన చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. విదేశాంగ శాఖ ఆయన మృతిని ధ్రువీకరిస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి అన్ని రకాలుగా సాయం అందిస్తున్నాం. కేసు విచారణలో ఎప్పటికప్పుడు ఢిల్లీ పోలీసులతో సంప్రదింపులు చేస్తున్నాం" అని పేర్కొంది. బాధిత కుటుంబం గోప్యత దృష్ట్యా ఇతర వివరాలేవీ వెల్లడించడం లేదని తెలిపింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం ఏడుగురు మృతి

**-10 మంది పరిస్థితి విషమం**

తమిళనాడులోని తిరుత్తని దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను, చికిత్స నిమిత్తం క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు రోడ్డు ప్రమాదాలపై పోలీసులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. వాహనదారుల్లో మార్పు రావట్లేదు. నిబంధల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ సామాన్య జనాలను పొట్టనపెట్టుకుంటున్నారు.

# 32 లక్షల కోట్ల 'ముద్ర' రుణాలు : మోదీ

**మమ్మల్ని దూషించే వారు.. సున్నా సీట్లు ఉన్నవారికి ఇందులో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదు**



ప్రధాని మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్సహించే లక్ష్యంతో 'ముద్రా' యోజన కింద రూ.32 లక్షల కోట్ల రుణాలను ఇచ్చామని పేర్కొన్నారు. సున్నా సీట్లు వచ్చిన వారు ఇందులో ఎన్ని సున్నాలు ఉంటాయో లెక్కించలేరంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

"ముద్రా పథకం కింద పేద ప్రజలకు ఇప్పటివరకు రూ.32 లక్షల కోట్ల రుణాలు అందించాం. మమ్మల్ని దూషించే వారు.. సున్నా సీట్లు ఉన్నవారు.. ఈ రూ.32 లక్షల కోట్లలో ఎన్ని సున్నాలు ఉన్నాయో లెక్కించలేరు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సూరత్లో ఆహార భద్రత సంతృప్త ప్రచారం ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొన్న మోదీ.. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవకపోవడాన్ని ఉద్దేశిస్తూ ఈ విధంగా స్పందించారు.

ఐదు కోట్ల నకిలీ రేషన్ కార్డులను ఏరివేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆహార భద్రతా లక్ష్యాలను సాధించేందుకు సూరత్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం అన్ని జిల్లాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

మరోవైపు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన సోషల్ మీడియా ఖాతాల నిర్వహణను మహిళలకే అప్పగిస్తానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు. ఇదిలాఉంటే, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'ప్రధానమంత్రి ముద్రా యోజన' కింద రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించిన విషయం తెలిసిందే.

# నేను కుర్చొని పని చేసే సీఎంను కాదు: రేఖా గుప్తా

***- గత ప్రభుత్వంపై మండిపడ్డ ఢిల్లీ ముఖ్యమంత్రి***



దేశ రాజధానిలో ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆక్ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం దేశరాజధాని అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజీవాల్ ప్రజల గురించి ఆలోచించకుండా శీష్ మహల్ నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనలా తాను మహల్లో కూర్చొని పని చేసే సీఎంను కానన్నారు. 24గంటలు ప్రజల మధ్యే ఉంటూ వారి కోసం పని చేసే ముఖ్యమంత్రినని చెప్పారు.

దిల్లీలో మహిళను సీఎంను చేయడంతో సులభంగా అధికారం తమ చేతిలో పెట్టుకోవచ్చని భాజపా నేతలు ఈ పదవిని కట్టబెట్టినట్లు వస్తున్న వార్తలపై ఆమె బదులిచ్చారు. మహిళలపై భాజపాకు ఉన్న గౌరవంతోనే దేశరాజధానికి తనను సీఎంగా నియమించారని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న తనను కేవలం ప్రజలు మాత్రమే నియంత్రించగలరని తెలిపారు. పార్టీ నేతలు కేవలం తనకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తారే తప్ప అధికారం తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే ఆలోచన వారికి ఉండదని చెప్పారు. తామంతా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కలిసికట్టుగా దేశరాజధానిని అభివృద్ధి బాటలో నడుపుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. "అధికారం చేపట్టిన మొదటి రోజే శీష్ మహల్లో ఉండబోనని చెప్పాను. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును విశ్రాంతి, సౌకర్యం కోసం ఉపయోగించుకునే హక్కు నాకు లేదు. ఆ ఆస్తి దిల్లీ ప్రజలది" అని రేఖా గుప్తా అన్నారు.

ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో అధికారిక నివాసంగా ఉపయోగించిన బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా అభివర్ణించింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7 స్టార్ రిసార్ట్ మార్చుకున్నారని విమర్శించింది. కేజీవాల్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని దెబ్బతీశాయి.

# కేంద్రంపై తమిళ సీఎం స్టాలిన్ 'డీలిమిటేషన్' వార్

***ఏడు రాష్ట్రా సీఎంలకు లేఖ - 22న చెన్నైలో సమావేశానికి హాజరుకావాలని కోరారు***

లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రంపై పోరాడుతున్నారు. ఈ విషయంపై తాజాగా ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కసరత్తుకు వ్యతిరేకంగా 'జాయింట్ యాక్షన్ కమిటీ' ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు. ఇటీవల తమిళనాడులో స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో జరిగిన తీర్మానం ఆధారంగా ఈ లేఖలు రాశారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ్ బెంగాల్, ఒడిశాకు వీటిని పంపారు.

సమష్టి కార్యాచరణ కోసం 22న చెన్నైలో సమావేశానికి హాజరుకావాలని కోరారు. అలాగే ఈ రాష్ట్రాలకు చెందిన సీనియర్ నేతలు, అధికార, ప్రతిపక్ష నాయకులను ఆయన ఆహ్వానించారు. "డీలిమిటేషన్ అనేది సమాఖ్యవాదంపై చేస్తోన్న దాడి. ఇది పార్లమెంట్లో మన హక్కులకు కోత పెట్టి, జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించడమే అవుతుంది. ఈ అన్యాయాన్ని మేం సహించబోం" అని స్టాలిన్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు.

***ఏమిటీ డీలిమిటేషన్ వివాదం..?***

లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. జనాభా తక్కువగా ఉండటంతో లోక్సభలో వాటి ప్రాతినిధ్యానికి కోత పడుతుందన్న భయాలున్నాయి. కుటుంబ నియంత్రణ పాటించడంలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయమే వాటి పాలిట శాపం కానుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధిక జనాభా కలిగిన ఉత్తర్ ప్రదేశ్, బిహార్లు లోక్సభలో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా పెంచుకోనున్నాయి.

ఫలితంగా కేంద్రం నుంచి తమకు రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా దక్షిణాది రాష్ట్రాలకు తగ్గిపోతుందనే ప్రచారం జరుగుతోంది. పర్యవసానంగా ఉత్తర-దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లే ప్రమాదముంది. తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే భావన దక్షిణ భారత రాష్ట్రాల్లో వ్యాపిస్తోంది.



అందుకే జనాభా ప్రాతిపదికన లోక్సభ నియోజకవర్గాల పునర్విభజనను తమిళనాడు పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఈ అంశంలో కేంద్రంతో పోరాడుతోంది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది..

# కలిసి పనిచేద్దాం

## భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలపై చైనా

న్యూఢిల్లీ-బీజింగ్ పరస్పరం విరోధం పెంచుకొనేకంటే భాగస్వాముల్లా కలిసి పనిచేయడం ఉత్తమమని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే కీలకమైన తమ రెండు దేశాల మధ్య సహకారం అత్యంత ముఖ్యమన్నారు. దీనిని ఆయన సమన్వయంతో చేసే నృత్యంతో పోల్చారు. "చైనా- భారత్ భాగస్వాములుగా పరస్పర విజయానికి సహకరించుకోవాలి. దీనిని సాధించడానికి డ్రాగన్- ఎలిఫెంట్ డ్యాన్స్ ఒక్కటే ఇరుపక్షాలకు ఉన్న సరైన మార్గం" అని వాంగ్‌యీ వ్యాఖ్యానించారు. ఇరుదేశాలు పరస్పరం చిన్నబుచ్చుకోవడం కంటే ఒకరికొకరు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారమే రెండు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలను బలోపేతం చేస్తుందన్నారు.

ఇక న్యూఢిల్లీ- బీజింగ్ మధ్య మెరుగైన సంబంధాలు ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ సౌత్ దేశాలకు కూడా ప్రయోజనమన్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి.. అంతర్జాతీయ వేదికలపై




గ్లోబల్ సౌత్ (పేదదేశాల) స్థానాన్ని శక్తిమంతం చేస్తుందన్నారు. ఇరుదేశాల మధ్య వివాదాలను దౌత్యమార్గంలో పరిష్కరించుకొంటామని.. సమష్టి ప్రయోజనాలను కాపాడుకోవడానికి సహకారం అవసరమని వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. "చర్చల ద్వారా పరిష్కారంకాని సమస్యే లేదు. అదే సమయంలో సహకారంతో చేరుకోలేని లక్ష్యాలు లేవు" అని వ్యాఖ్యానించారు. దక్షిణాఫ్రికాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల భేటీలో భారత మంత్రి జైశంకర్ చైనా మంత్రి వాంగ్‌యీ భేటీ అయ్యారు. తర్వాత కొన్ని వారాల్లోనే ఈ ప్రకటనలు వెలువడ్డాయి. వాస్తవానికి 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు అట్టడుగుస్థాయికి పడిపోయాయి. ఆ తర్వాత పలు విడతలుగా ఇరుదేశాలకు చెందిన దౌత్యవేత్తలు, సైనికాధికారులు చర్చలు జరిపారు. 2024లో ప్రధాని మోదీ- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో భేటీ అయ్యారు. ఆ తర్వాతనే సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్నచోట్ల నుంచి ఇరుదేశాల బలగాలు వెనక్కి తగ్గి పాతస్థితికి చేరుకొన్నాయి. మరోవైపు ఈ ఏడాది చైనా షాంఘై సహకార సంస్థ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. భారత ప్రధాని మోదీ అందులో పాల్గొనడం అత్యంత కీలకంగా మారనుంది.

# సముద్రంలో 4 పడవలు బోల్తా

### - 186 మంది గల్లంతు



పొట్టకూటి కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం దేశం దాటిన 186మంది కలలు నడిసంద్రంలో మునిగిపోయాయి. వలసదారులతో వెళు తున్న నాలుగు పడవలు సముద్రంలో బోల్తా పడ్డాయి. ఈ విషాద ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. 186మంది గల్లంతైనట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ మీడియాకు వెల్లడించింది. యెమెన్, జిబౌటి తీర ప్రాంతాల మధ్య ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిపింది. గల్లంతైన 186 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

గల్ఫ్‌లో ఉపాధి, తమ దేశంలో ఘర్షణకు దూరంగా వెళ్లిపోవాలని ఇథియోపియా ప్రజలు ఈ మార్గాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వలస మార్గం. ఇదిలా ఉంటే, జనవరిలో ఇదే తరహా ప్రమాదం జరిగింది. యెమెన్ తీరంలో పడవ మునగడంతో సుమారు 20మంది ఇథియోపియా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఐఓఎం ప్రకారం.. 2024లో ఈ మార్గంలో 558మంది ప్రాణాలు కోల్పోయారు.

# మిమ్మల్ని భూమికి తీసుకొస్తాం

### - వ్యోమగాములకు ట్రంప్ సందేశం



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తొమ్మిది నెలలుగా చిక్కుకు పోయిన సంగతి తెలిసిందే. త్వరలోనే వారు భూమికి రానున్నట్లు పలు మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. సునీత కూడా మంగళవారం ఐఎస్ఎస్ నుంచి విలేక రులతో మాట్లాడుతూ త్వరలోనే భూమి మీదకు చేరుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం.. తీసుకె ళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపిస్తూ భరోసా ఇచ్చారు. అత్యంత అసమర్థ అధ్యక్షుడి పాలన (బైడెన్) కారణంగానే ఇంత కాలం మీరు చిక్కుకుపోయారని.. వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు.

వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తోందని విమర్శించారు. ఇకపై అలా జరగనివ్వనని ఆయన పేర్కొన్నారు. వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు అప్పగించినట్లు ట్రంప్ వెల్లడించారు. దాదాపు రెండువారాల్లో మస్క్ స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్‌మోర్‌లు భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్ లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్‌మోర్ లు అప్పటినుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటు న్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమగాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్‌ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరిగిందని గతంలో అధికారులు పేర్కొన్నారు.

తాజాగా వ్యోమగాములు స్పేస్‌నుంచి మీడియాతో మాట్లాడారు. తమ కోసం మార్చి 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమిమీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు. అయితే ట్రంప్ తాజా ప్రకటనతో వారిని భూమిపైకి తీసుకు వచ్చేందుకు స్పేస్‌ఎక్స్ చేపట్టిన చర్యలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది.

# సిరియాలో అలజడి

### అసద్ విధేయుల దాడిలో 13మంది పోలీసులు మృతి



రాజకీయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సిరియాలో ఆకస్మిక దాడులు చెలరేగాయి. తిరుగుబాటుదారుల ఆక్రమణతో మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశాన్ని వీడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మద్దతుదారులు పోలీసులపై దాడులు చేయడంతో 13మంది మృతి చెందారు. స్థానిక అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సిరియాలోని జబ్లే పట్టణంలో ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపై అసద్ మద్దతుదారులు దాడులు చేసిన ఘటనలో 13మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, ఈ దాడిలో 16 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది. అసద్ దేశాన్ని వీడినప్పటినుంచి ఆయన మద్దతుదారులు, ఇస్లామిక్ గ్రూపుల మధ్య వైరం చెలరేగుతోంది. ఈక్రమంలో తాజా దాడి జరిగినట్టు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ దాడుల నేపథ్యంలో సమీప నగరాల్లో 12 గంటలు కర్ఫ్యూ విధించారు. 2011లో నాటి అధ్యక్షుడు అసద్‌కు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ఆయన ప్రయత్నించడంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. ప్రభుత్వ దళాలు.. తిరుగుబాటుదారుల మధ్య జరిగిన ఈ పోరులో 6 లక్షల మందికి పైగా చనిపోయారు. రష్యా, ఇరాన్ అండతో సిరియాలోని మెజారిటీ ప్రాంతాలపై అసద్ పట్టు నిలుపుకొన్నారు. అయితే, తిరుగుబాటుదారులు ఇటీవల మెరుపువేగంతో సిరియాను ఆక్రమించుకున్నారు. దీంతో అసద్ తన కుటుంబంతో సహా రష్యాకు పారిపోయారు.

# పేలిన స్టార్‌షిప్ రాకెట్



అంతరిక్ష రంగంపై క్రమంగా పట్టు సాధిస్తున్న ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ ప్రయోగించిన స్టార్ షిప్ మెగా రాకెట్ విఫలమైంది. ఇది నిజంగా ఆ సంస్థకు పెద్ద కుదుపు. టెక్సాస్‌లోని బొకాచికా వేదికగా ఓ రాకెట్‌ను ప్రయోగించారు. అయితే, ఆ రాకెట్ తొలుత విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లినా అంతరిక్షంలో పేలిపోయింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.. రాకెట్ పేలిపోవడంపై స్పేస్‌ఎక్స్ స్పందించింది. ఇటీవల నిర్వహించిన ప్రయోగం సైతం ఇలాగే జరిగినట్లు తెలిపింది. వీటినుంచి పాఠాలు నేర్చుకుంటామని వెల్లడించింది. ఇక, రాకెట్ పేలిపోవడంతో దానినుంచి భారీగా శకలాలు కిందికి దూసుకొచ్చాయి. ఫ్లోరిడా, బహమాస్ ప్రాంతాల్లోని ఆకాశంలో ఈ శకలాలు తారాజువ్వల్లా కనిపించాయి. ఈ క్రమంలోనే ఎయిర్ ట్రాఫిక్‌కు సైతం అంతరాయం ఏర్పడింది. ఇదిలాఉండగా.. జనవరిలోనూ స్పేస్‌ఎక్స్ నిర్వహించిన పునర్వినియోగ భారీ రాకెట్ స్టార్‌షిప్ ఫలమైంది. సాంకేతిక కారణాల వల్లే రాకెట్ పేలిపోయినట్టు ఆ సంస్థ పేర్కొంది. ఆ రాకెట్‌కు సంబంధించిన శకలాలు కరేబియన్ సముద్రంలో పడ్డాయి. అయితే, బూస్టర్ క్షేమంగా లాంచ్ ప్యాడ్‌పైకి చేరింది.

# ఉక్రెయిన్‌కు కీలక శాటిలైట్ చిత్రాలు కట్

### - ట్రంప్‌తో వాగ్వాదం ఎఫెక్ట్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో చర్చల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. ఆ ఊహించని పరిణామంపై కన్నెర్ర చేస్తున్న అగ్రరాజ్యం.. కీవ్‌కు అందిస్తోన్న అనేక రకాల సాయాలపై కోత విధించే పనిలో పడింది. ఇందులో భాగంగా నిఘా సమాచారాన్ని ట్రంప్ సైన్యం ఇప్పటికే నిలిపివేయగా.. తాజాగా యూఎస్ ఏరోస్పేస్ సంస్థ 'మక్సర్' కూడా చర్యలకు ఉపక్రమించినట్టు తెలుస్తోంది. యుద్ధానికి సంబంధించిన కీలక శాటిలైట్ చిత్రాలను కీవ్ సేనలకు అందించడం నిలిపివేసినట్లు ఉక్రెయిన్ మీడియా వెల్లడించింది.

ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ మొదలు పెట్టినతర్వాత.. జెలెన్ స్కీ ప్రభుత్వానికి అమెరికా కీలక నిఘా సమాచారాన్ని అందిస్తోంది. రష్యా దండయాత్ర చేయనున్న విషయాన్నీ అప్పట్లో వారం ముందే చేరవేసింది. ముఖ్యంగా యుద్ధం సమయంలో కీలక శాటిలైట్ చిత్రాలను అమెరికా సంస్థ 'మక్సర్.. ఉక్రెయిన్ సైన్యానికి చేరవేస్తోంది. దీంతో రష్యా సేనలపై దీటుగా పోరాడగలుగుతోంది. తాజాగా అవి నిలిపివేయడంతో జెలెన్ స్కీ సైన్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు నిఘా సమాచారం నిలిపివేయడంపై ఇటీవల స్పందించిన అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్.. కీవ్‌తో ఉన్న సంబంధాలను ట్రంప్ యంత్రాంగం సమీక్షిస్తోందన్నారు. ఈ చర్యలు తాత్కాలికమా? లేక పూర్తిగా అమల్లో ఉంటాయా? అనే దానిపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఇలా రష్యాతో పోరులో కీలకమైన నిఘా సమాచారాన్ని అమెరికా నిలిపివేసిన నేపథ్యంలో కీవ్‌కు అండగా ఉంటామని ఫ్రాన్స్ ప్రకటించింది. తాము ఎప్పటికప్పుడు నిఘా సమాచారాన్ని ఉక్రెయిన్‌తో పంచుకుంటామని తెలిపింది.

### భారత్-న్యూజిలాండ్ ఫైనల్..

## శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ ముంగిట టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు భారీ ప్రమోషన్ దక్కింది. అతని సెంట్రల్ కాంట్రాక్ట్‌ను పునరుద్ధరించేందుకు బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. గతంలో బీసీసీఐ ఆదేశాలను పాటించలేదని శ్రేయస్ అయ్యర్‌తో పాటు ఇషాన్ కిషన్‌ల సెంట్రల్ కాంట్రాక్ట్‌లను రద్దు చేస్తూ బోర్డు క్రమశిక్షణ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. అందుబాటులో ఉన్న సీనియర్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశించగా.. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ బేఖాతరు చేశారు.

దేశవాళీ క్రికెట్‌కు బదులు ఐపీఎల్ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొన్నారు. దాంతో ఆగ్రహానికి గురైన బీసీసీఐ.. సెంట్రల్ కాంట్రాక్ట్‌లను తొలగించడంతో పాటు టీమిండియాకు దూరంగా ఉంచింది. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. మళ్లీ టీమిండియా పిలుపును అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికైన అతను అనూహ్యంగా.. విరాట్ కోహ్లీ గాయపడటంతో చివరి నిమిషంలో జట్టులోకి వచ్చి హాఫ్ సెంచరీ సాధించాడు.

ఈ సిరీస్‌లో నిలకడగా ఆడిన అతను.. తుది జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే జోరు కనబర్చాడు. 4 మ్యాచ్‌ల్లో 48.75 సగటుతో 195 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలున్నాయి. ఇక నాలుగు మ్యాచ్‌ల్లో 40 ప్లస్ రన్స్ చేయడం విశేషం. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో అతను ఆడిన ఇన్నింగ్స్ టీమిండియాకు విజయాన్ని కట్టబెట్టింది. ఈ క్రమంలోనే అతనికి రివార్డ్ ఇచ్చేందుకు బీసీసీఐ సిద్ధమైనట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. సాధారణంగా ప్రతీ ఏడాది ఆటగాళ్ల వార్షిక కాంట్రాక్ట్‌లను బీసీసీఐ ఐపీఎల్ ప్రారంభానికి ముందే ప్రకటిస్తోంది. కానీ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో ఇంకా ఈ కాంట్రాక్ట్‌లను వెల్లడించలేదు.

టోర్నీ ముగిసిన తర్వాత ప్రకటించే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్‌కు ఈసారి మెరుగైన కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉందని బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్‌ల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రాలు ఏ ప్లస్ కేటగిరిలో కొనసాగుతున్నారు. అయితే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన ఈ ముగ్గురి కాంట్రాక్ట్‌లు మారే అవకాశం ఉంది. ఒకవేళ భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిస్తే.. జట్టులో ఉన్న ఆటగాళ్లందరికి మెరుగైన కాంట్రాక్ట్‌లు దక్కనున్నాయి.

### వర్షం ముప్పు లేదు..

# మరి 'ఫైనల్' టై అయితే విజేతను ఎలా నిర్ణయిస్తారు?

### రేపే టీమిండియా-న్యూజిలాండ్ ఫైనల్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు చేరుకుంది. దుబాయ్ వేదికగా ఆదివారం భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది. పాకిస్థాన్లో మాదిరిగా దుబాయ్‌ల మ్యాచ్‌లకు వర్షం ఆటంకం లేదు. దీంతో మ్యాచ్ ఎలాంటి ఇబ్బందిలేకుండా జరుగుతుందని వాతావరణ శాఖ చెబుతోంది. అయితే, 2019 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో మ్యాచ్ టై అయినట్లు.. ఇప్పుడు కూడా టై అయితే పరిస్థితి ఏంటనేది క్రికెట్ అభిమానుల సందేహం. అప్పుడంటే బౌండరీలను కౌంట్ చేసి కివీస్ను కాదని ఇంగ్లాండ్ను విజేతగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఐసీసీపై తీవ్రస్థాయిలో విమర్శలు రేగాయి. దీంతో ఇలాంటి కీలక సమయంలో మ్యాచ్ టైగా ముగిస్తే విజేతను తేల్చేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. అదేంటో చూద్దాం.

**వారిదే టైటిల్..**

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇరు జట్లూ ఒకే స్కోరు చేసి టై అయిందనుకుందాం. అప్పుడు విజేతను నిర్ణయించేందుకు సూపర్ ఓవర్ను వేయిస్తారు. టీ20 ఫార్మాట్‌లో ఇలాంటి విధానాన్ని అమలుచేస్తుంటారు. ఒకవేళ ఆ సూపర్ ఓవర్ కూడా టైగా ముగిస్తే.. మరిన్ని సూపర్ ఓవర్లను ఆడాల్సి ఉంటుంది. విజేత ఎవరనేది తేలేవరకూ తప్పదు. ఆ సూపర్ ఓవర్(ర్లు) ఎవరు గెలుస్తారో వారిదే ఛాంపియన్స్ ట్రోఫీ. ఓడిన జట్టు రన్నరప్ నిలుస్తుంది.

**ఒకవేళ వర్షం వస్తే..**

పాకిస్థాన్‌లో మాదిరిగా దుబాయ్లో ఇప్పుడు వర్షం పడే అవకాశం లేదు. అయితే, అనుకోనివిధంగా వర్షం వచ్చిందనుకుంటే ఇరు జట్లూ విజేతగా ట్రోఫీని పంచుకుంటాయి. మ్యాచ్ ఫలితం రావాలంటే ఇరు జట్లూ కనీసం 25 ఓవర్ల ఆట ఆడాలి. అప్పుడే డక్ వర్త్ లూయిస్ పద్ధతిన విజేతను తేలుస్తారు. వర్షం వల్ల ఫైనల్ రద్దు కావడంతో 2002లో భారత్, శ్రీలంక జట్లు పంచుకొన్న సంగతి తెలిసిందే. రెండు రోజులపాటు మ్యాచ్ సాగినా.. ఒక్కో ఇన్నింగ్స్ మాత్రమే జరిగాయి. ఫలితం తేల్చే అవకాశం లేకపోవడంతో కప్ ఇరు జట్లకూ దక్కింది.

# దుబాయ్ పిచ్ భారత్‌కు బాగా తెలుసు

### న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్



ఛాంపియన్స్ ట్రోఫీలో తుది పోరుకు భారత్-కివీస్ సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు మైదానంలో పిచ్ తెలిసి ఉండటం కలిసొచ్చే అంశమని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ అభిప్రాయపడ్డాడు. కానీ, తాము తీవ్రంగా ప్రయత్నిస్తామని తెలిపాడు.

"వారు అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లోనే ఆడటంతో అక్కడి పిచ్ పరిస్థితి వారికి బాగా తెలుసు. సహజంగా మనమేం చేయాలనేదాన్ని పిచ్ కొద్దిగా నిర్ణయిస్తుంది. లాహోర్‌తో పోలిస్తే అక్కడ బంతి మరింత నెమ్మదిగా కదులుతోంది. అది చిన్న విషయమే. కానీ, దాన్ని కూడా మేం విస్మరించం" అని శాంట్నర్ పేర్కొన్నాడు.

ఇక గ్రూప్ దశలో.. భారత్ చేతిలో 44 పరుగుల తేడాతో ఓటమి పైనా కివీస్ సారథి స్పందించాడు. "మేం నాడు బలమైన జట్టుతో తలపడ్డాం. ఇప్పుడు మరింత మెరుగైన వచ్చామని భావిస్తున్నాను. మ్యాచ్‌ల కోసం వివిధ ప్రదేశాలకు ప్రయాణించడం ఈ టోర్నీలో సాధారణమే. మనం ఎదుర్కొనే సవాళ్లలో ఇదీ ఒకటి. పాకిస్థాన్, దుబాయ్‌లో అన్ని ప్రదేశాలకూ వెళ్లామనుకొంటాను. మా కుర్రాళ్లు కూడా దీన్ని టోర్నమెంట్‌లో భాగమనుకుంటారని భావిస్తున్నాను" అని అన్నాడు.

**భారత్‌తో మ్యాచ్‌కు హెన్రీ అనుమానమే..**

మరోవైపు, కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ స్టార్ బౌలర్ మాట్ హెన్రీ ఆడటం అనుమానంగా మారింది. దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ క్లాసన్ క్యాచ్‌ను అందుకునే క్రమంలో అతడి భుజానికి గాయమైంది. అతడు మ్యాచ్‌కు దూరమైతే మాత్రం ఆ జట్టుకు గట్టి ఎదురు దెబ్బే. ఎందుకంటే, ఈ టోర్నమెంట్‌లో అతడే అత్యధిక వికెట్లను సాధించాడు. కెప్టెన్ శాంట్నర్ మాత్రం హెన్రీ విషయంలో ఆశావహంగానే ఉన్నాడు. మూడు రోజుల విశ్రాంతి తర్వాత అతడు మ్యాచ్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. దీనిపై కివీస్ కోచ్ గ్యారీ స్టెడ్ మాట్లాడుతూ.. హెన్రీ విషయంలో ఏమీ చెప్పలేమన్నారు. "అతడు కోలుకొని వస్తాడని ఆశిస్తున్నాం. కొన్ని స్కాన్లు కూడా చేయించాం. కానీ, ఈ పరిస్థితుల్లో ఆ విషయాన్ని కచ్చితంగా మేం చెప్పలేకపోతున్నాం" అని పేర్కొన్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమిండియాలో కీలక మార్పులు!



దుబాయ్ వేదికగా ఆదివారం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. ఈ టోర్నీ తర్వాత భారత్ క్రికెట్‌లో పెను మార్పులు జరిగే అవకాశం ఉంది. టోర్నీ ముగిసిన తర్వాత వన్డే, టెస్టు జట్ల కెప్టెన్సీకి వీడ్కోలు పలికి కేవలం ఆటగాడిగానే రోహిత్ కొనసాగనున్నట్లు తెలుస్తోంది. అటు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల్లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది.

రోహిత్ శర్మ భారత్ క్రికెట్ చరిత్రలో విజయవంతమైన నాయకుల్లో ఒకడిగా పేరు తెచ్చుకున్నాడు. అన్ని ఐసీసీ టోర్నీల్లో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లిన తొలి కెప్టెన్‌గా రోహిత్ ప్రపంచ రికార్డు సాధించాడు. మూడేళ్లలో నాలుగు ఐసీసీ టోర్నీల్లో భారత్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లిన ఘనత రోహిత్ సొంతం. 2023 వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్, 2023 వన్డే ప్రపంచ కప్, 2024 టీ20 ప్రపంచ కప్, ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను ఫైనల్‌కు చేర్చాడు. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగే తుది పోరులో న్యూజిలాండ్‌తో

భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. అయితే, ఈ టోర్నీ ముగిసిన తర్వాత భారత్ క్రికెట్‌లో కీలక మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టోర్నీ అనంతరం కెప్టెన్సీకి రోహిత్ శర్మ వీడ్కోలు పలకనున్నట్లు జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. వన్డే, టెస్టు జట్ల నాయకత్వానికి గుడ్‌బై చెప్పి కేవలం ఆటగాడిగా మాత్రమే రోహిత్ జట్టులో కొనసాగనున్నట్లు వెల్లడించాయి.

2027 వన్డే ప్రపంచ కప్, వచ్చే వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ సీజన్ కోసం జట్టు సన్నాహకాల్లో భాగంగా రోహిత్ కెప్టెన్సీని వదులుకోనున్నట్లు సమాచారం. భవిష్యత్తు ప్రణాళికలగురించి తెలియజేయాలని ఇప్పటికే రోహిత్‌కు చెప్పడం జరిగిందని రిటైర్‌మెంట్ పూర్తిగా అతని నిర్ణయమని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఐతే రోహిత్ కెప్టెన్సీని కొనసాగించాలనే చర్చ కూడా జరుగుతోందని తెలిపాయి.

ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత ఘోర పరాభవం తర్వాత జరిగిన సమీక్షలోనే రోహిత్..భవిష్యత్తుపై చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తనలో ఇంకా క్రికెట్ ఆడే సత్తా మిగిలే ఉందని రోహిత్ విశ్వసిస్తున్నాడని.. బీసీసీఐ వర్గాలు చెప్పాయి. అయితే, తన భవిష్యత్ కార్యాచరణ ఏమిటని యాజమాన్యం అతడిని అడిగిందని తెలిపాయి. కెప్టెన్సీ విషయంలో మాత్రం మేనేజ్‌మెంట్ మార్పు వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

వచ్చే వరల్డ్‌కప్ నాటికి జట్టును సిద్ధం చేసుకోవాలని రోహిత్‌కూ తెలుసునని ఇదే విషయం గురించి ఇప్పటికే చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, ప్రధాన కోచ్ గంభీర్‌తో చర్చలు కూడా జరిగినట్లు పేర్కొన్నాయి. రోహిత్ కెప్టెన్‌గా వైదొలిగితే మాత్రం టీమ్‌ఇండియా తదుపరి నాయకుడు ఎవరనేది ఆసక్తిగా మారింది.

ప్రస్తుతానికి వైస్ కెప్టెన్‌గా ఉన్న శుభమన్ గిల్‌కే నాయకత్వ పగ్గాలు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా పోటీలో ఉన్నప్పటికీ ఫిట్‌నెస్ సమస్యలు, వయస్సు అడ్డంకిగా మారనున్నాయి. అటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంశం కూడా చర్చకు రాగా అతడితో కూడా యాజమాన్యం మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే, కోహ్లీ భవిష్యత్తుకు ఇప్పట్లో ఢోకా లేనట్లే అనిపిస్తోందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత సెంట్రల్ కాంట్రాక్ట్‌ల విషయంలోనూ బీసీసీఐ చర్యలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వరల్డ్ టెస్టు ఛాంపియన్స్‌లో ఘోర వైఫల్యం తర్వాత ఏ ప్లస్ గ్రేడ్ జాబితాను బీసీసీఐ పునఃసమీక్షించాలని చూస్తోంది. మూడు ఫార్మాట్లలో నాణ్యమైన క్రికెట్ ఆడే వారికి ఏ ప్లస్ గ్రేడ్‌ను బీసీసీఐ కేటాయిస్తుంది.

ప్రస్తుతం ఏ ప్లస్ గ్రేడ్ జాబితాలో రోహిత్, విరాట్, బుమ్రా, జడేజాలు ఉన్నారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే టీ-20లకు గుడ్‌బై చెప్పేశారు. ఇప్పుడు వన్డేలకు కూడా వీరు రిటైర్‌మెంట్ ఇస్తే గ్రేడింగ్‌లో మార్పులు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అటు కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్‌ల గ్రేడ్లను పెంచే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. అటు సెంట్రల్ కాంట్రాక్టును పోగొట్టుకున్న శ్రేయస్ అయ్యర్ తిరిగి కాంట్రాక్టు పొందే అవకాశం ఉంది.




# ఓటీటీల్లో కొత్త సినిమాల జోరు



ఓటీటీల్లో సినిమాల జోరు పెరిగింది. ఒక్క శుక్రవారమే వివిధ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో ఐదు సినిమాలు హడావుడి చేస్తున్నాయి. అవేంటంటే.. సోనూ.. 'ఫతేహ్': సోనూసూద్ ప్రధాన పాత్ర పోషించి.. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'ఫతేహ్'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తీర్చిదిద్దిన సినిమా జనవరి 10న థియేటర్లలో సందడి చేసింది. ఇప్పుడు మార్చి 7న ఓటీటీలో ప్రత్యక్షమైంది. జియో హాస్టార్ వేదికగా హిందీలో స్ట్రీమింగ్ అవుతోన్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కథానాయిక.

### శర్వా 'మనమే':

శర్వానంద్, కృతిశెట్టి జంటగా శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో రూపొందిన రొమాంటిక్ కామెడీ డ్రామా 'మనమే'. గతేడాది జూన్ 7న విడుదలైన ఈ చిత్రం దాదాపు 10 నెలల తర్వాత ఓటీటీలోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. వినోదం, భావోద్వేగాల మిళితంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు.





### హిందీ.. గేమ్ ఛేంజర్ :

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్'. కియారా అద్వాణీ కథానాయిక. సంక్రాంతి కానుకగా థియేటర్లో విడుదలైన ఈ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పుడు హిందీ ప్రేక్షకుల కోసం జీ5 ఓటీటీ వేదికగా అందుబాటులోకి వచ్చింది.



### శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్:

హాస్యనటుడు వెన్నెల కిశోర్ కీలక పాత్రలో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మూవీ వినోదాన్ని పంచింది. ప్రస్తుతం ఈటీవీ విన్ స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా మార్చి 7నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలోనూ లభిస్తోంది.




### అక్షయ్ 'స్కైఫోర్స్':

అక్షయ్‌కుమార్, వీర్ పహారియా, సారా అలీఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రల్లో నటించిన వార్ డ్రామా 'స్కైఫోర్స్'. జనవరి 24న వచ్చిన సినిమా పర్వాలేదనిపించింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా శుక్రవారంనుంచి అద్దె ప్రాతిపదికన స్ట్రీమింగ్ అవుతోంది.

## ఇంకా స్క్రిప్టే కాలేదు..!



టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా త్రిష హీరోయిన్‌గా "విశ్వంభర" అనే భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే చిత్రం తర్వాత చిరు సాలిడ్ లైనప్‌ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ లైనప్‌లో దర్శకుడు అనీల్ రావిపూడితో ఒక ఎంటర్టైనర్‌ని కూడా ప్లాన్ చేశారు. దీనిపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాని కూడా అనీల్ తన మార్క్ స్పీడ్‌తో కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికే ప్లాన్ చేస్తున్నారు. లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ రూమర్ సినిమాపై వైరల్‌గా మారింది. మెగాస్టార్ ఈ సినిమాకి 90 రోజులు కాల్షీట్స్ ఇచ్చేసారని.. త్వరలోనే సినిమా మొదలు కానుందని. ఇది ఎంతవరకూ నిజమన్న సందేహాలూ లేకపోలేదు. నిజానికి అనీల్ సినిమా స్క్రిప్ట్ స్టేజ్‌లోనే ఉన్నాడు. అలాగే చిరు కూడా విశ్వంభర కంప్లీట్ చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. తర్వాతే అనీల్ సినిమాపై దృష్టి పెట్టనున్నారట. కేవలం 90 రోజులే ఇచ్చారనే దానిలో నిజం లేదని తెలుస్తుంది. అంతకంటే తక్కువ సమయంలో చిరు ముగించినా ఎలాంటి ఆశ్చర్యం లేదు.

## పొలిటీషియన్ అయ్యేవాడిని..

'క' సక్సెస్ తర్వాత నటుడు కిరణ్ అబ్బవరం నటించిన చిత్రం 'దిల్ రూబా'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన కెరీర్, పెళ్లి తర్వాత లైఫ్ స్టైల్ ఎలా మారిందన్న విషయాలు మాట్లాడారు. తనకు రాజకీయాలంటే ఎంతో ఇష్టమన్నారు. ఇప్పటి వరకూ తాను ఎన్నో రాజకీయాలను చూశానని తెలిపారు. "నాకు రాజకీయాలంటే ఎంతో ఇష్టం. నటుడిని కాకపోయి ఉంటే రాజకీయాల్లోకి అడుగుపెట్టేవాడిని. మంచి, చెడు అనేది పక్కనపెట్టి ప్రజలతో మమేకం కావడం నాకు నచ్చుతుంది. రాయలసీమకు చెందిన వ్యక్తిని కావడంతో చిన్నప్పటి నుంచి రాజకీయాలను దగ్గరగా చూశా. అందువల్లనే నాకు కూడా వాటిపై ఆసక్తి పెరిగిందనుకుంటున్నా. భవిష్యత్తులో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టాలనుకుంటున్నా. ఫుడ్ బిజినెస్‌లో రాణించాలనేది నా ఆసక్తి. మంచి రాయలసీమ స్టైల్ ఆహారం అందించాలని ఉంది. అందుకు సంబంధించిన సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే అనౌన్స్ చేస్తాను" అని కిరణ్ అబ్బవరం తెలిపారు.

నటుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు.. తన జాబ్ వదిలేయాల్సి వచ్చిందని ఆనాడు బాధతో కన్నీళ్లు వచ్చేశాయని కిరణ్ అబ్బవరం చెప్పారు. పెళ్లి తర్వాత జీవితం సంతోషంగా ఉందన్నారు. 'దిల్ రూబా' విషయానికి వస్తే.. విశ్వకరుణ్ దర్శకుడు. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. కేథి దేవిసన్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా మార్చి 14న విడుదల కానుంది. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి..




## ఎమర్జెన్సీ.. ఓ చెత్త చిత్రం

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఆ సినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటి, రాజకీయ నాయకురాలు రమ్య. అది ఏమీ బాలేదంటూ విమర్శలు చేశారు. ముఖ్యంగా కంగన మేకింగ్‌ను ఆమె తప్పుపట్టారు. "కంగనారనౌత్ మంచి నటి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఆమె తెరకెక్కించిన 'ఎమర్జెన్సీ' వీక్షించా. ఆ సినిమాను చెత్తగా తీశారు. అందుకే ప్రేక్షకులు కూడా ఆ చిత్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. కంగన గతంలో 'మణికర్ణిక' తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఆ సినిమా కంటెంట్ బాగుంది కాబట్టే ప్రేక్షకులు దానిని హిట్ చేశారు" అని బెంగళూరు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించారు. గతేడాదిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలుమార్లు వాయిదా పడింది. సినిమాలో తమని కించపరిచేలా చూపించారంటూ ఓవర్గం సెన్సార్కు లేఖ రాసింది.దీంతో ఈ సినిమాకు సెన్సార్ రావడం ఆలస్యమైంది. ఈ క్రమంలోనే జనవరి 17న ఇదివిడుదలై మిశ్రమ స్పందనలకే పరిమితమైంది.



## పార్టనర్ ఎంపికలో జాగ్రత్త!

నటి తమన్నా, నటుడు విజయ్ వర్మ విడిపోయారంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న తమన్నా.. ప్రేమ, రిలేషన్‌షిప్లపై తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. నిస్వార్థమైన ప్రేమను తాను నమ్ముతానని అన్నారు. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలు పెడతామో.. అప్పుడే అసలు సమస్యలొస్తాయని చెప్పుకొచ్చారు.

"ప్రేమ, రిలేషన్షిప్‌కు అసలైన అర్థం తెలియక చాలామంది గందరగోళానికి గురవుతుంటారు. ఇద్దరి వ్యక్తుల మధ్య షరతులు ఎప్పుడు మొదలవుతాయో.. అక్కడ ప్రేమ అనేది ఉండదని నమ్ముతాను. ఎందుకంటే ప్రేమ నిస్వార్థమైనది. ఆ బంధంలో ఎలాంటి షరతులు ఉండవు. అది ఎప్పటికీ వన్‌సైడ్ లవ్‌లోనే ఉంటుంది. ప్రేమ అనేది భావోద్వేగాలతో కూడుకున్నది. ఎదుటి వ్యక్తి ఎలా ఉండాలి? ఏం చేయాలనే విషయంలో నీకంటూ అంచనాలు ఏర్పడ్డాయంటే, అది వ్యాపార లావాదేవీతో సమానం. నేను ఎవరినైనా ప్రేమిస్తే వారి భావాలకు స్వేచ్ఛను ఇవ్వాలి, వారిని వారిలా ఉండనివ్వాలనే విషయాన్ని గ్రహించా. రిలేషన్‌లో ఉన్నప్పుడు కంటే లేనప్పుడే నేను ఆనందంగా ఉన్నాననిపిస్తుంది" అని తమన్నా తెలిపారు. భాగస్వామిని కలిగి ఉండటం ఓ మంచి అనుభూతి అన్నారు. భాగస్వామి ఎంపిక విషయంలో ఒకింత జాగ్రత్తగా ఉండాలంటూ ఒకరకమైన హెచ్చరిక చేశారు.